vaarthapatrika.com

# వార్తపత్రిక

జాతీయ తెలుగు దినపత్రిక

vaarthapatrika.com / epaper.vaarthapatrika.com

TS-02-0297488

విలేకరులు కావలెను

వార్తపత్రిక

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న వార్తపత్రిక దినపత్రికలో బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9490617567- 87903 15659

ఎడిటర్ : మరే చిన్నబాబు తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 61 బుధవారం , ఏప్రిల్ 01, 2026 , పేజీలు -08 వెల : 2 /-

## ఏప్రిల్ 2 నుంచి పెద్ద ఎత్తున

# గ్రామసభలు

- సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరణ
- అభివృద్ధిపై ప్రజలకు అవగాహన
- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్,మార్చి 31 :** ప్రజా పాలన -ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రజా పాలన -ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రామసభలను పెద్ద ఎత్తున నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన ప్రజాభవన్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు. గ్రామ సభలు నిర్వహించే క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే తరహాలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను డిప్యూటీ సీఎం ఆదేశించారు. మొదట ముఖ్యమంత్రి సందేశం వినిపించి ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పెద్ద ఎత్తున చదివి వినిపించాలని సూ చించారు. రైతు భరోసా లబ్దిదారుల పేర్లు, 200 యూనిట్ల విచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల మిగతా2లో...

## ఆటో సర్వీసులకు

# గ్యాస్ కొరత

- తక్షణమే సమస్య పరిష్కరించండి: కేంద్రమంత్రి హరిదీప్ సింగ్ పూరికి ఉత్తమ్ లేఖ



**హైదరాబాద్,మార్చి 31 :** హైదరాబాద్‌లో ఎల్‌పీజీ ఆటోరిక్షాలు ఎదుర్కొంటున్న గ్యాస్ కొరతపై కేంద్ర మంత్రి హరిదీప్ సింగ్ పూరికి రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. ఆటో కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే అదనపు ఎల్‌పీజీ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. గృహ అవసరాల కోసం డొమెస్టిక్ ఎల్‌పీజీ సరఫరా 100 శాతం కొనసాగించాలని కోరారు. కమర్షియల్ ఎల్‌పీజీ పంపిణీపై కేంద్ర మార్గదర్శకాలు అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో ఆటో ఎల్‌పీజీ రంగం తీవ్రంగా ప్రభావి తమైందన్నారు. తెలంగాణలో సుమారు 1 లక్ష ఎల్‌పీజీ ఆటోరి క్షాలు రోడ్లపై నడుస్తున్నాయి. ప్రభుత్వ సంస్థల వాటా కేవ లం 20 శాతం మాత్రమే ఉంది. ప్రైవేట్ కంపెనీలు 80 శాతం మార్కెట్‌ను ఆక్రమించాయి. రాష్ట్రవ్యాప్తంగా 110 ప్రైవేట్ ఎల్‌పీజీ ఔట్‌లెట్లు ఉన్నాయి. రోజుకు సుమారు 55 మెట్రిక్ టన్నుల ఆటో ఎల్‌పీజీ కొరత ఏర్పడింది. అనేక ప్రైవేట్ ఔట్‌లెట్లు మిగతా2లో...



## ఒంటిమిట్టలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

- నేటి కళ్యాణోత్సవానికి సిఎం చంద్రబాబు దంపతుల రాక

**ఒంటిమిట్ట,మార్చి 31 :** ఒంటిమిట్టలోని ప్రసిద్ధ కోదండరామ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మో త్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ఇందులో భాగంగా ఏప్రిల్ 1 బుధవారం రాత్రి ఒంటిమిట్ట సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ మహోత్సవానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మిగతా2లో...



- కేరళ ప్రచారం కోసం 30నన అసెంబ్లీ వాయిదా
- కాళేశ్వరంపై కేంద్రమంత్రి వ్యాఖ్యలు సరికావు
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేత హరీష్

## అసెంబ్లీలో సమస్యలు చర్చకు

# రాకుండా చేశారు

**హైదరాబాద్,మార్చి 31 :** ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వివిధ కారణాలతో అసెంబ్లీ సమయాన్ని వృథా చేశారని మాజీ మంత్రి, డిప్యూటీ ఎ÷-లోర్ లీడర్ హరీష్ రావు అన్నారు. అసెంబ్లీని ఇష్టం వచ్చినట్లు నడిపారని.. అసెంబ్లీలో టీ బ్రేక్ అని చెప్పి, ముఖ్యమంత్రి ఢిల్లీ నుండి వస్తున్నాడని ఒకరోజు, కేరళ నుండి వస్తున్నాడని ఒకరోజు.. నాలుగు గంటలు వృథా చేశారన్నారని ఆరోపించారు. మీడియా సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ.. ఒకరోజు పెండ్లి ఉందని పోతరు, ఒకరోజు ÷నాన్స్ మినిస్టర్ ప్రిపేర్ అవుతున్నాడని అని సభ ఆపేస్తారు. అసలు సభకు వచ్చి ప్రిపేర్ అవుతారా, ప్రిపేర్ అయ్యాక సభకు వస్తారా..? అని హరీష్ రావు ప్రశ్నించారు. ఒకరోజు విద్యుత్ ఉద్యోగులకు చెక్కులు ఇవ్వాలని 4 గంటలు వృథా చేశారని.. మండిపడ్డారు. కేరళ ఎన్నికల కోసం శాసనసభని 30వ తేదీనే బంద్ పెట్టారు. కేరళ ఎన్నికలు మీకు మిగతా2లో...



## చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు

- నలుగురు పోలీసులకు గాయాలు

**విజయవాడ,మార్చి 31 :** కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో నలుగురు పోలీసులకు తీవ్రగాయాలయ్యాయి. మందుగుండు సామగ్రిని పోలీసులు బయట నుంచి తీసుకొచ్చి పీఎస్‌లో పరిశీలిస్తుండగా ఈ ఘటన చోటుచేసున్నట్లు సమాచారం. గాయపడిన వారిలో ఎస్సైతో పాటు పోలీసు వాహన డ్రైవర్ దుర్గాంజనేయులు, ఇద్దరు కానిస్టేబుళ్లు ఉన్నారు. వీరిని వెంటనే స్థానికంగా ఉన్న ఓ ఆస్పత్రికి తరలించి చికిత్స మిగతా2లో...

## అసోంలో మహిళలకు మూడువేల తాయిలం

- 31 హామీలతో బిజెపి మేనిఫెస్టో విడుదల




**గౌహతి,మార్చి 31 :** త్వరలో ఎన్నికలు జరగనున్న అస్సాంలో మంగళవారం బిజెపి సంకల్ప పాత్ర పేరుతో 31 హామీలతో మేనిఫెస్టోను విడుదల చేసింది. ఈ హామీల్లో కీలకంగా ఉమ్మడి పౌరస్మృతి (యుసిసి), మహిళలకు అరుణోదరు పథకం కింద నెలకు మూడువేల రూపాయల్ని నేరుగా తమ బ్యాంకు అకౌంట్లలో జమ చేయడం వంటివి ఉన్నాయి. మేనిఫెస్టో విడుదల సందర్భంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ మాట్లాడుతూ.. 'అస్సాంని ప్రకాశవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే బిజెపి లక్ష్యంగా పెట్టుకుంది' అని ఆయన అన్నారు. ఉత్తరాఖండ్, గుజరాత్ రాష్ట్రాల మాదిరిగానే అస్సాంలో కూడా యుసిసిని అమలు చేయడమే బిజెపి అజెండా మిగతా2లో...

## నలంద ఆలయంలో వద్ద తొక్కిసలాట

- 8మంది మహిళా భక్తులు మృత్యువాత


2లో

## కేరళలో రాహుల్ ఉధృత ప్రచారం

ఎల్‌డిఎఫ్‌తో బిజెపి కుమ్మక్కు

అందుకే శబరిమల ఘటనపై మాట్లాడడం లేదు

మరోమారు విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ నేత


2లో



## మార్జిన్ కోసం చికెన్ దుకాణాదారుల ఆందోళన

- నేటి నుంచి బంద్ పాటిస్తామని ప్రకటన

**హైదరాబాద్,మార్చి 31 :** తెలంగాణలో నేటి నుంచి చికెన్ దుకాణాలు బంద్ కానున్నాయి. పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్‌లు పెంచే వరకు నిరవధిక బంద్ పాటిస్తా మని చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ మిగతా2లో...

## ట్యాంక్ బండ్ శివకు 5లక్షల ఆర్థిక సాయం

- అందచేసిన సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,మార్చి 31 :** ట్యాంక్ బండ్ శివకు ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాయం అందించారు. కుటుంబానికి రూ.5 లక్షలు ఆర్థికసాయంతో పాటు అతని కుమారుడు వేణుమాధవ్ కు హోం గార్డు ఉద్యోగ నియామకపత్రం అందజేసారు. ట్యాంక్ బండ్ పై ఎంతో మంది ప్రాణాలను కాపాడిన శివ గురించి ఇటీవల ముఖ్యమంత్రి దృష్టికి చేరింది. ట్యాంక్ బండ్ శివ దీన పరిస్థితిని అర్థం చేసుకున్న సిఎం అతడిని ఆదుకోవడానికి నిర్ణయించారు.ఉపాధి లేక కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు పడుతున్న ట్యాంక్ బండ్ శివకు ఆర్థిక సాయం మిగతా2లో...

# ఏప్రిల్ 2 నుంచి పెద్దఎత్తున గ్రామసభలు

(మొదటి పేజీ తరువాయి)

జాబితాను సాధ్యమైనంతవరకు గ్రామ సభలో చదివి వినిపించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు జూన్ 2 నుంచి అందరికీ జీవిత బీమా అమలు చేయబోతున్న విషయాన్ని వివరించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం ఆ కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు గ్లాస్ పాలు, మూడు రోజులపాటు రాగి జావా అందిస్తున్న విషయాన్ని వివరించాలన్నారు. ఇంటర్ కళాశాలల విద్యార్థులకు కొత్తగా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న విషయం అందరికీ తెలిసేలా వివరించాలన్నారు. వీటిని వివరించే క్రమంలో సాంస్కృతిక శాఖ, పౌర సంబంధాల శాఖ సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తున్నాం, గ్రామాల వారిగా విడుదలైన నిధుల వివరాలను అందుబాటులో పెట్టుకుని గ్రామసభ రోజు ఆ గ్రామానికి ఎంత చేరిందో ప్రకటించాలి అన్నారు. ÷-రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం అవుతున్న తీరును ఎప్పటికప్పుడు చీఫ్ సెక్రటరీ మరియు ప్రణాళికా శాఖ జిల్లా కలెక్టర్ ల నుంచి సమాచారం సేకరిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకే పరిమితం కాదు మౌలిక సదుపాయాల అభివృద్ధి, సేవా రంగాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు

# ఆటో సర్వీసులకు గ్యాస్ కొరత

(మొదటి పేజీ తరువాయి)

డ్రై అవుట్ పరిస్థితి నెలకొంది. ప్రజా రవాణాలో అంతరాయం, ప్రజల్లో ఆందోళన కొనసాగుతోంది. ప్రైవేట్ కంపెనీలకు ఖాజల నుంచి సరఫరా అంతరాయం ఏర్పడిందని లేఖలో మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ ఔట్‌లెట్లలో ఆటో ఎల్‌పీజీ అందుబాటు ఉంచాలని విజ్ఞప్తి చేశార. ప్రైవేట్ కంపెనీలకు తక్షణ సరఫరా కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఔట్‌లెట్లలో లీటర్‌కు రూ.75, ప్రైవేట్ ఔట్‌లెట్లలో లీటర్‌కు రూ.93 వరకు విక్రయిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ లేఖలో పేర్కొన్నారు. ధరల పెరుగుదలపై నియంత్రణ చర్యలు అవసరమని.. కేంద్రం తక్షణ జోక్యం వల్ల ప్రజా రవాణా సేవలు నిలకడగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# అసెంబ్లీలో సమస్యలు చర్చకు రాకుండా చేశారు

(మొదటి పేజీ తరువాయి)

అవసరం ఏమో..? తెలంగాణ ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీకి శాసనసభ ముఖ్యం, ప్రజా సమస్యలు ముఖ్యమని హరీష్ రావు స్పష్టం చేశారు. శాసనసభలో పహిల్వాన్లు అని రేవంత్ రెడ్డి అంటాడు, కత్తులతో తలలు తీసేస్తామని ఇంకో సభ్యుడు అంటాడు. మరి ఇవన్నీ ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయరా..? కాంగ్రెస్ సర్కార్‌ను హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు అనాగరిక భాష మాట్లాడాడు, మరి అది రిఫర్ చేయరా ఎథిక్స్ కమిటీకి..? అని అడిగారు. మీరు అసెంబ్లీలో మా గొంతు నొక్కే ప్రయత్నం చేసినా, ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని నిలదీస్తూనే ఉంటామని హరీష్ రావు హెచ్చరించారు.

రేవంత్ రెడ్డి, సీఆర్ పాటిల్ వ్యాఖ్యలకు మధ్య తేడా లేదని హరీష్ రావు అన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వమే అన్ని అనుమతులు ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు కూడా కాళేశ్వరం చాలా గొప్ప ప్రాజెక్టు అని ప్రశంసించాయి. నితిన్ గడ్కరీ, పీవీ నరసింహన్ లాంటి ఎందరో ప్రముఖులు కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణాకు వరప్రదాయిని అని అన్నారు.

కేవలం బీఆర్ఎస్ పార్టీ మీద బు రదజల్లడానికే కాళేశ్వరం గురించి తప్పుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క రూ.50 కోట్లు ఇస్తే ఇంకొక 2 లక్షల ఎకరాల ఆయకట్టు వస్తుందని, రెండేళ్ల నుండి దాదాపు 20 లేఖలు రాస్తున్నా ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందిస్తలేదని అన్నారు. మీకు మా మీ ద కోపం ఉంటే తీర్చుకోండి.. కానీ ఆ కోపాన్ని రైతుల మీద చూపకండని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు.

# ఉచిత బస్సుతో మహిళలకు మేలు

**పదివేల కోట్లు ఆదాచేసిన మహిళలు**

**ఆర్టీసీ అభివృద్ధికి అనేక చర్యలు**

**మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**

**హైదరాబాద్,మార్చి 31 :** తెలంగాణ ప్రజా భవన్ వేదికగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ప్రగతిపై కీలక ప్రకటన చేశారు. ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని ఆయన గుర్తుచేశారు. డిసెంబర్ 9, 2023న ప్రారంభమైన మహాలక్ష్మి పథకం అద్భుత ఫలితాలను ఇస్తోందని మంత్రి వెల్లడించారు. ఇప్పటివరకు 290 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించి.. దాదాపు 10 వేల కోట్ల రూపాయలను ఆదా చేసుకున్నారని తెలిపారు. మహిళా ప్రయాణికులను కేవలం ప్రయాణికులుగా మాత్రమే కాకుండా, వారిని ఆర్టీసీకి యజమానులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ప్రతిరోజూ 65 లక్షల మంది ప్రయాణికుల్లో 40 లక్షల మంది మహిళలే ఉంటున్నారని.. 97 డిపోల పరిధిలో రోజూ 35 లక్షల కిలోమీటర్లు బస్సులు తిరుగుతున్నాయని మంత్రి పొన్నం తెలిపారు. ఈ భారీ లక్ష్యాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్న డ్రైవర్లు, కండక్టర్లకు ఆయన ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా రాఖీ వంటి పండుగ దినాల్లోనూ కుటుంబాలకు దూరంగా ఉండి సేవలందించిన కార్మికుల కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. ఎలక్ట్రిక్ బస్సుల విషయంలో కొందరు కావాలని తప్పుదోవ పట్టిస్తున్నారని, యూనియన్ల పేరుతో రెచ్చగొట్టే చర్యలను మానుకోవాలని హెచ్చరించారు. తెలంగాణకు ఆర్టీసీయే లైఫ్ లైన్ అని ప్రజల రవాణా అవసరాలను తీర్చడంలో ఆర్టీసీ అగ్రస్థానంలో ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీని రాష్ట్రంలోని ప్రతి మూలకు చేర్చేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామన్నారు. నియోజకవర్గాల వారీగా కొత్త రూట్లు, కొత్త బస్సులు , బస్ స్టేషన్ల అభివృద్ధిపై ప్రజా ప్రతినిధుల నుంచి నివేదికలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే హైదరాబాద్‌లో 340 కొత్త రూట్లలో బస్సులను ప్రారంభించామని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని సర్వీసులు అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమంపై స్పందిస్తూ.. బకాయిలను తీరుస్తున్నామని, యూనియన్ల ఏర్పాటు, ఆర్టీసీ విలీనం అంశాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని మంత్రి పొన్నం వెల్లడించారు.



# పసుపు రైతులకు ప్రభుత్వం భరోసా

**తడిసిన పసుపు కొనుగోళ్లకు నిర్ణయం**

**మార్కెట్‌యార్డు అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం**



**హైదరాబాద్,మార్చి 31 :** పసుపు రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉం టుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల అన్నారు. తేమ కలిగిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేస్తామన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బం దులకు గురి చేయొద్దన్నారు. రైతులను ఇబ్బంది పెడితే మార్కెట్ అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిజామాబాద్ మార్కెట్‌కు పసుపు భారీగా వస్తోంది. 1,500 టార్పాలిన్ల పంపిణీ కోసం బిడ్డింగ్ పూర్తి చేశాం. పసుపు కొనుగోళ్లు వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించాం. మేలు రకం పసుపు పంటకు ప్రభుత్వం ఖరారు చేసిన ధర చెల్లిస్తున్నాం. రైతులకు చెల్లింపులు సక్రమంగా జరగాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశాం అని తుమ్మల పేర్కొన్నారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..పసుపు రైతులకు ఊరటనిస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. అకాల వర్షాలతో పసుపు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని చెప్పారు. తడిసిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దని అధికారులను హెచ్చరించారు. మార్కెట్ యార్డు అధికారులు రైతులను ఇబ్బంది పెడితే.. కఠిన చర్యలు తీసుకుంటామంటూ మంత్రి తుమ్మల వార్నింగ్ ఇచ్చారు. . నిజామాబాద్ మార్కెట్‌కు భారీగా పసుపు వచ్చిందన్నారు. 4,500 కుప్పలు (27,400 బస్తాలు) యార్డుకు చేరిందన్నారు. 500 కుప్పలు బహిరంగ ప్రదేశాల్లో నిల్వ ఉందని చెప్పిన మంత్రి.. పసుపు రక్షణకు 1,500 టార్పాలిన్‌లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

# కేరళలో రాహుల్ ఉధృత ప్రచారం

**తిరువనంతపురం,మార్చి 31 :** కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో రాహుల్ ప్రచారం ఉధృతం చేశారు. వరుసగా రెండోరోజు ఆయన వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. అయితే అధికార అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్, బీజేపీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. సిద్ధాంతాలకు వ్యతిరేకంగా బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టిందని ఆరోపించారు. అందువల్లే ఈ ఎన్నికల్లో ఎల్డీఎఫ్ గెలవాలని మోదీ కోరుకుంటున్నారని అన్నారు. బీజేపీతో కూడిన ఎల్డీఎఫ్‌కు, కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్‌కు మధ్యే ఎన్నికల పోరాటం జరుగుతోందన్నారు. కన్నూరులో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ మాట్లాడారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తున్న సీపీఎం మాజీ నేతలు వి.కున్హికృష్ణన్, టీవీ గోవిందన్‌లు కూడా రాహుల్ ప్రసంగించిన వేదికపై పాల్గొన్నారు. ఈ ఎన్నికలు రెండు సిద్ధాంతాలకు మధ్య జరుగుతున్న పోరని, తొలిసారి బీజేపీ-లెఫ్ట్ ఫ్రంట్ చేతులు కలపడం అంతా చూస్తున్నామని రాహుల్ అన్నారు. బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టడం ఇష్టంలేకనే ఆ పార్టీలోని కొందరు సీనియర్లు యూడీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని చెప్పారు. లెఫ్ట్ ఫ్రంట్ ఇంకెంతమాత్రం వామపక్ష పార్టీ కాదని, అతివాద రైట్‌వింగ్ పార్టీ అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఎక్కడకు వెళ్లినా ఆలయాలు, మతం గురించి మాట్లాడతారని.. కానీ ఇక్కడకు వచ్చినప్పుడు మాత్రం శబరిమల ఆలయంలో బంగారం తాపడాలు మాయం కావడంపై ఎందుకు మాట్లాడటం లేదని రాహుల్ ప్రశ్నించారు. రాష్ట్రంలో లెఫ్ట్ ఫ్రంట్ తిరిగి గెలవాలని ఆయన కోరుకుంటున్నారని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం లేదని అన్నారు. సీపీఎంను బీజేపీ కంట్రోల్ చేస్తోందని, యూడీఎఫ్‌ను మాత్రం కాదని చెప్పారు. తనకు సవాల్ విసరగలిగే సత్తా కాంగ్రెస్‌కు మాత్రమే ఉందనే విషయం మోదీకి బాగా తెలుసునని అన్నారు. మోదీని కాంగ్రెస్ ప్రతిఘటించడం అందరికీ తెలుసునని, కానీ మోదీని కేరళ సీఎం కానీ, కేరళ సీఎంను మోదీ కానీ విమర్శించడం ఎవరూ విని ఉండరని రాహుల్ అన్నారు.

# ఒంటిమిట్టలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

దంపతులు హాజరవుతారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సీఎం దంపతులు సమర్పించనున్నారు. కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం, పుర వీధులు రంగురంగుల దీపాలు, ప్రకాశవంతమైన ప్రదర్శన బోర్డులతో అలంకరించారు. భక్తుల సౌకర్యార్థం తగిన ఏర్పాట్లు చేయడంతో పాటు, పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. మార్చి 26న అంకురార్పణతో ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఏప్రిల్ 5 వరకు వైభవంగా జరగనున్నాయి. బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శనం చేసుకుంటున్నారు. మంగళవారం ఉదయం మోహిని అలంకారంలో కోదండరాముడు భక్తులకు దర్శనమిస్తున్నాడు. ఇవాళ రాత్రి గరుడ వాహనంపై ఒంటిమిట్ట పురవీధుల్లో స్వామి వారి ఊరేగింపు నిర్వహించనున్నారు.

# చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు

(మొదటి పేజీ తరువాయి)

అందిస్తున్నారు. పేలుడు ధాటికి పీఎస్‌లోని ఫర్నిచర్, బయట నిలిపి ఉంచిన వాహనాలు దెబ్బతిన్నాయి. చల్లపల్లి సీఐ కేఎస్ రావు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. పేలుడుకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. పీఎస్‌లో పేలుడు ఘటనపై రాష్ట్ర హోంమంత్రి అనిత స్పందించారు. జిల్లా ఎస్పీతో ఆమె మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గాయాలపాలైన పోలీసులకు మెరుగైన వైద్యం అందించాలని అనిత ఆదేశించారు.

# అసోంలో మహిళలకు మూడువేల తాయిలం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. అలాగే లవ్ జీహాద్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటాం అని ఆయన అన్నారు. యుసిసిని రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల పరిధిలోకి వచ్చే ప్రాంతాల నుంచి మినహాయిస్తామని, గిరిజన వర్గాల్లో దీని అమలు చేయమని ఆయన అన్నారు. రద రహిత అస్సాంను మార్చేందుకు రాబోయే రెండేళ్లలో 18 వేల కోట్లను ఖర్చు చేస్తాం. లక్షపతి దీదీ పథకం కింద 40 లక్షల మంది మహిళలకు 25 వేల రూపాయలు అందిస్తాం. వచ్చే ఐదేళ్లలో రెండు లక్షల జాబ్‌లు ఇస్తాం. ఒక జిల్లా, ఒక కళాశాల, ఒక విశ్వవిద్యాలయం, ఒక ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేస్తాం. అరుణోదరు పథకం కింద ఇస్తున్న రూ. 1250లను పెంచి మహిళలకు 3,000లు అందించడానికి ప్రయత్నిస్తాం అని హిమంతబిశ్వ శర్మ అన్నారు. మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో సిఎం హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, సర్బానంద సోనోవాల్, ఆ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు దిలీప్ సైకియా హాజరయ్యారు.ద

# నలంద ఆలయంలో వద్ద తొక్కిసలాట

**పాట్నా,మార్చి 31 :** బీహార్‌లోని నలందలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. నలందలో ఒక ఆలయం వద్ద తొక్కిసలాట జరిగింది. నలంద జిల్లాలోని శీతలా మాత ఆలయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందారు. అందరూ మహిళలే కావడం గమనార్హం.ఈ ఘటనలో మరో 12 మందికి పైగా గాయపడ్డారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఈ తొక్కిసలాట చోటు చేసుకుంది. నలంద జిల్లాలోని బీహార్ షరీఫ్‌కు దాదాపు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న మఘ్రా గ్రామంలోని శీతలాష్టమి ఆలయం వద్ద ఈ తొక్కిసలాట జరిగింది. చైత్ర మాసంలోని చివరి మంగళవారం కావడంతో, ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అధిక సంఖ్యలో మహిళలు మంగళవారం నాడు ఈ గుడికి వస్తుంటారు. నిర్వహణ లోపం కారణంగానే ఈ తొక్కిసలాట జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పదుల సంఖ్యలో మహిళలు స్పృహ తప్పిపోడిపోయిన దృశ్యాలు కలవరపెడుతున్నాయి. బాగా రద్దీగా ఉండడంతో అంబులెన్స్‌లు కూడా అక్కడకు చేరుకోవడం ఇబ్బందిగా మారింది. గాయపడిన వారికి స్థానికులు సపర్యలు చేస్తున్నారు. చేతులతో ఎత్తుకుని అంబులెన్స్‌ల వద్దకు తీసుకెళ్తున్నారు.

# మార్జిన్ కోసం చికెన్ దుకాణాదారుల ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

హెచ్చరించింది. గతంలో కంటే మార్జిన్ ఇప్పుడు తక్కువగా ఇస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో పౌల్ట్రీ వాళ్లు రిటైల్ దుకాణాలకు కిలోకు రూ.26 మార్జిన్ ఇచ్చేవారని, గత ఇరవై ఏళ్లుగా ఇదే మార్జిన్ ఇస్తున్నారని, ఇటీవల ఈ మార్జిన్ రూ.16 కు తగ్గించారని దుకాణ యజమానులు ఆందోళన వ్యక్తంచేశారు.కేజీ చికెన్ మార్జిన్ రూ.30 ఇవ్వాలని ఓనర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. అందుకే మార్జిన్ పెంచే వరకు రేపటి నుంచి నిరవధిక బంద్‌కు పిలుపునిస్తున్నట్లు తెలిపింది. ప్రస్తుతం చికెన్ విక్రయాలపై వస్తున్న లాభాలు తక్కువగా ఉండటంతో షాపులు నిర్వహించడం కష్టంగా మారినట్లు అసోసియేషన్ నాయకులు చెబుతున్నారు. తక్కువ మార్జిన్ వల్ల వ్యాపారుల జీవనోపాధి సవాల్‌గా మారిందని అంటున్నారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు నిరసన కొనసాగుతుందని తెలిపారు.

# ట్యాంక్ బండ్ శివకు 5లక్షల ఆర్థిక సాయం


(మొదటి పేజీ తరువాయి)

అందించాలని నిర్ణయించారు. ట్యాంక్ బండ్ శివకు అవసరమైన సాయం అందించాలని కొద్ది రోజుల క్రితం అధికారులను ఆదేశించారు. ఉపాధి కోసం ట్యాంక్ బండ్ సమీపంలో ఒక స్విమ్మింగ్ పూల్ నిర్మించి ఇవ్వాలని ట్యాంక్ బండ్ శివ కోరారున ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను సిఎం ఆదేశించారు. శివ కుటుంబానికి డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం చేతులమీదుగా సాయం అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన ట్యాంక్ బండ్ శివ, కుటుంబసభ్యులు.

# మాకు సాయం చేయలేదుగా.. ఇక మీ క్రూడ్ ఆయిల్‌ను మీరే తెచ్చుకోండి: ట్రంప్

**ఇరాన్, మార్చి 31 :**ఇరాన్‌పై దాడుల్లో తమకు సహకరించని దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా తన అసంతృప్తిని వెళ్ళగక్కారు. యూఎస్‌కు సహకరించని దేశాలు హోర్ముజ్ జలసంధికి వెళ్లి ముడి చమురును తెచ్చుకోవాలని అన్నారు. అది కుదరకపోతే అమెరికా నుంచి ముడి చమురును కొనుగోలు చేయాలని సూచించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో ఆయన పోస్టు పెట్టారు.'ఇరాన్ విషయంలో యూఎస్‌కు సాయం చేయక చివరకు హోర్ముజ్ జలసంధి నుంచి చమురును తెచ్చుకోలేకపోతున్న బ్రిటన్ వంటి దేశాలకు నేను ఒక సూచన చేస్తున్నాను. మీకు రెండు మార్గాలు ఉన్నాయి. ఒకటి యూఎస్ నుంచి ముడి చమురును కొనుగోలు చేయాలి. మా వద్ద అది సమృద్ధిగా ఉంది. రెండోది కాస్త ధైర్యాన్ని కూడగట్టుకుని హోర్ముజ్‌కు వెళ్లి చమురును తెచ్చుకోవాలి. మీ కోసం మీరు పోరాడటాన్ని ఇకపై మీరు నేర్చుకోవాలి. యూఎస్ మీకు ఎల్లప్పుడూ సాయంగా వస్తుందని అనుకోవద్దు. మీరూ మాకు సహాయం చేయలేదన్న విషయాన్ని మర్చిపోవద్దు. ఇరాన్ దాదాపుగా తుడిచిపెట్టుకుపోయింది. కష్టమైన ఈ పనిని మేము పూర్తి చేశాము. ఇక మీ ముడి చమురును మీరే వెళ్లి తెచ్చుకోండి' అని ట్రంప్ పోస్టు పెట్టారు.గల్ఫ్ ఉద్రిక్తతలు మొదలై నెల రోజులు దాటిపోయినా ఇరాన్ ఇప్పటికీ హోర్ముజ్‌పై తన పట్టును సడలించని విషయం తెలిసిందే. ఈ జలసంధి మీదుగా చమురు రవాణా కు ఆటంకాలు ఏర్పడటంతో అంతర్జాతీయ మార్కెట్స్‌లో ముడి చమురు ధరలు ఆకాశాన్ని అంటు తున్నాయి.

# మట్టివాసనలో మానవత్వం... మంజుల కవిత్వ గాథ



**బాల్యం :**

పల్లె పరిమళంలో పుట్టిన వ్యక్తిత్వం
మట్టివాసనలో మమకారం కలిసిన ఆ పల్లె గాలి...
అక్కడే మంజుల పత్తిపాటి అనే ఒక సున్నిత హృదయం రూపుదిద్దుకుంది.ఆలేరు పల్లె గాలిలో, మట్టి పరిమళంలో పెరిగిన ఆ చిన్నారి... పుస్తకాలతో పాటు జీవితాన్ని కూడా చదివింది.
రాధ నర్సింహారావు దంపతులకు మూడవ సంతానంగా జన్మించిన ఆమెకు, తండ్రి ఉపాధ్యాయ వృత్తి కేవలం జీవనోపాధి కాదు---అది విలువల బాట.
1974లో ఆలేరు నేలపై పుట్టిన ఆ చిన్నారి, పుస్తకాల మధ్య మాత్రమే కాదు, ప్రకృతి ఒడిలో కూడా పెరిగింది. అల్లారుముద్దుగా పెరిగినా, ఆ పల్లె జీవితం ఆమెకు మానవత్వాన్ని నేర్పింది.
టైపింగ్ హయ్యర్, లోయర్ పరీక్షల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించడం ఆమె పట్టుదలకి నిదర్శనం.
తన చిన్ననాటి జ్ఞాపకాలను "పల్లెటూరి జ్ఞాపకాలు"గా పదాల్లో నింపినప్పుడు ఆమె హృదయం కవిత్వంగా పలికింది.

**వివాహం :**

బాధ్యతల బాటలో బలమైన అడుగులు
చిన్న వయస్సులోనే వివాహం...
జీవితం ఒక్కసారిగా బాల్యాన్ని వెనక్కి నెట్టేసి బాధ్యతల వైపు నడిపింది.బావి నీళ్ళ బరువు కేవలం భుజాలపై కాదు---జీవితంపై పడింది.బిందెలు మోసిన చేతులు, కట్టెల పొయ్యిపై వండిన వేళ్లు---కష్టాల్ని కరిగించి బలంగా మారాయి తర్వాత కలం పట్టి సమాజాన్ని మేల్కొలిపాయి.ప్రతి కష్టం ఆమెను కూల్చలేదు---మరింత గట్టి చేసింది. ఆ కష్టాల్లో ఆమె చిరునవ్వు చచ్చిపోలేదు...అదే ఆమె అంతర్ముఖ బలానికి నిదర్శనం.వీణా కార్యాలయంలో టైపిస్ట్‌గా పనిచేసి, తరువాత ఉపాధ్యాయురాలిగా సేవలందిస్తూ---
ఒక మహిళగా, ఒక తల్లిగా, ఒక వ్యక్తిగా తన పాత్రలను సమర్థంగా నెరవేర్చింది.

**రాజకీయ ప్రస్థానం:**

ప్రజల మధ్య పుట్టిన నాయకత్వం
స్వార్థం లేని సేవాభావం---అదే ఆమెకు అసలైన గుర్తింపు. స్వల్ప వేతనంలోనూ అవసరమైన వారికి చేయూతనిచ్చిన ఆ మనసు, రాజకీయాలకు మార్గం చూపింది.అందరిలో కలసి పోయే, అందరి కష్టాల్లోపాలుపంచుకునే తత్వాన్ని గ్రహించిన వారి జీవిత భాగస్వామి మంజుల పత్తిపాటిని తొలిసారిగా రాజకీయ- రంగప్రవేశం చేయించారు. మండల కేంద్రంలోని మన్నెవారి తుర్కపల్లి నుండి దీ=ూ పార్టీ తరుపున 2018 లో వీూజగా పోటీ చేసి రెండు ఓట్ల తేడాతో ఓడినా---ఆమె సంకల్పం మాత్రం ఓడిపోలేదు. దీ=ూ పార్టీ మండల అధ్యక్షు రాలిగా, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి, ప్రజల సమస్యలను తనవిగా భావించింది. రైతుల కష్టాలపై స్పందిస్తూ, రైతు సమస్యలపై గళమెత్తుతూ మార్కెట్ వ్యవసాయ కమిటీలో సేవలు అందించారు. రైతులకు గోనె సంచులు అందుబాటులో ఉంచుతు
లారీల కొరత లేకుండా చర్యలు తీసుకున్నారు.
రైతులకు సేవ చేస్తూ కరోన సమయంలో నిత్యావసర సరుకులు ప్రజలకు అందించి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆమె నాయకత్వం కేవలం పదవి కాదు, బాధ్యతగా మార్చుకొన్నది.
సామాజిక సేవ చేస్తూ వారి కష్టాలను ప్రత్యక్షంగా చూసిన తర్వాత సాహిత్య రచనల పట్ల ఆమె ఆసక్తి కనపరచినారు. అందుకు ఇంకో కారణం ఆమె పడిన కష్టాలు కూడా.
రాజకీయ ప్రయాణంలో ఊరు ఊరు తిరుగుతున్నఅప్పుడు ప్రత్యక్షంగా ప్రజల సాధక బాధలు తెలుసుకొని స్పందించి అధికారులకు తెలియచేసి సమస్య పరిష్కారం చేసేది

**అక్షరయాత్ర;**

హృదయం పలికిన కవిత్వం
జీవితాన్ని దగ్గరగా చూసిన కళ్లకు...
బాధను అనుభవించిన హృదయానికి...
కవిత్వం ఒక సహజ స్పందన.
మంజుల గారి కలం---కేవలం అక్షరాలు కాదు, అనుభవాల ప్రవాహం. ఆమె జీవితానుభవాలే ఆమె కలానికి మసి అయ్యాయి. మూడు వందలకు పైన కవితలు రాసింది. రైతుల కష్టం, మహిళల వేదన, బాల్యపు జ్ఞాపకాలు, ప్రకృతి పరిరక్షణ... ప్రతి అంశం ఆమె కవితల్లో జీవిస్తుంది.
రైతుల కష్టాలు, మహిళల అగచాట్లు,బాలకార్మిక వ్యవస్థ గురించి, పండుగలకు పకృతికి గల సంబంధాలు, పర్యావరణ పరిరక్షణ గురించి, బాల్య స్మృతులు, ఓటు హక్కు విలువ,
కళాకారుల కష్టాలు, స్త్రీ హృదయం, సాంఘిక అంశాలపై మరియు కళాకారులు దేవుని రూపాలు, అమ్మ హృదయం, శ్రీ సీతారామ దివ్య చరితం, చివరి దుప్పటి వంటి వంటి రచనలు- ఆమె అంతరంగ గాథలకు ప్రతిబింబాలు.
పత్రికలు, ఆన్‌లైన్ వేదికలు---అన్నింటిలో ఆమె కవిత్వం పాఠకుల హృదయాలను తాకుతోంది.

**ముగింపు:**

మట్టిలో మొలిచిన మానవత్వం, పద్యంగా వికసించింది
మట్టిలో పుట్టి...
కష్టాల్లో కరిగి...
సేవలో వెలిగిన ఒక జీవితం---మంజుల పత్తిపాటి.
ఆమె కలం కేవలం రాయదు...
మనసులను మేల్కొలుపుతుంది.
బాధను పలుకుతుంది.
ప్రకృతిని కాపాడమని పిలుస్తుంది.
మట్టివాసనలో మొలిచిన ఆ మానవత్వం...
ఈరోజు కవిత్వంగా వికసించి,
సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తోంది.

# అంగనవాడి లకు మే నెల అంతా సెలవులు మంజూరు చేయాలి

**– సిఐటియు పత్తికొండ మండల ప్రధాన కార్యదర్శి ఎం. రవిచంద్ర**




**పత్తికొండ మార్చి 31(వార్తా పత్రిక):-**పత్తికొండ పట్టణంలోని స్థానిక సిడిపిఓ కార్యాలయంలో ముందు అంగన్వాడీలకు జీతాలు కట్ చేయడంపై సిఐటియు అంగన్వాడి వర్కర్స్ అండర్ పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మోకాళ్లపై కూర్చుని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి పత్తికొండ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి లక్ష్మ, అధ్యక్షతన వహించగా సిఐటియు పత్తికొండ మండల ప్రధాన కార్యదర్శి ఎం. రవిచంద్ర, హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 23 నుంచి రిలే దీక్షలు మార్చి 2 విజయవాడ కార్యక్రమం సందర్భంగా చాలా జిల్లాల్లో ఒక రోజు కన్నా ఎక్కువ రోజులు జీతాలు కట్ చేశారని . మార్చి రెండవ తారీకు రోజు మాత్రమే జీతాలు కట్ చేయండి అని చెప్పి ముందుగానే అధికారులు అందరికీ రాష్ట్ర సిఐటియు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకత్వం తెలియజేసి పాల్గొనడం జరిగిందని అయినా మిగతా రోజులకు జీతాలు కట్ చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సెంటర్లు నడుపుతూనే రిలే దీక్షలు చేపట్టడం జరిగిందని ఇది ప్రతి ఒక్క సిడిపిఓ కు కార్యాలయ సిబ్బందికి కూడా తెలిసిన విషయమేనని వారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హాలిడే హోలీ రోజు కూడా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ కు జీతాలు ప్రభుత్వం కట్ చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. అలాగే ప్రీస్కూల్ పిల్లలు సెంటరు పంపించడానికి తల్లి,దండ్రులు ఇష్టపడటంలేదని . ప్రీ స్కూల్ పిల్లలు అనారోగ్యానికి గురౌతున్నారని ఆందోళన చెందు తున్నారని . గర్భిణీ బాలింతలు కూడా సెంటర్కు రాలేకపోతున్నారుని . ఆ సమయంలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు మధ్యాహ్నం సమయంలో ఇంటికి వెళ్ళడానికి వడదెబ్బకు గురై అనారోగ్యంపాలౌతున్నారని. అందువలన మే నెల అంతా ప్రీస్కూల్ పిల్లలకు, గర్భిణీ బాలింతలకు టేక్ హోం రేషన్ ఇచ్చి అంగన్వాడీలకు మే నెల అంతా వేసవి సెలవులు అమలు చెయ్యాలని. ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సిడిపిఓ కార్యాలయంలో ఉన్న కార్యాలయ సిబ్బంది సుధా గారికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి, రామలక్ష్మి, మారుతమ్మ, అరుణమ్మ, లక్ష్మీబాయి, గోవిందమ్మ, నాగలక్ష్మి, పాపమ్మ,ఆర్ రామలక్ష్మి, కస్తూరి, నాగవేణి, జ్యోతి, లక్ష్మీనరసమ్మ, రమణమ్మ, పుష్పవతి, రుక్మిణి, రాధాకుమారి, రామచంద్రమ్మ, శకుంతలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం

**– భూమిలో బంగారు వెలికితీస్తూ ప్రాణంతకమైన సైనేట్ వాడుతూ**



**కర్నూల్ ( తుగ్గలి) మార్చి 31 (వార్త పత్రిక):-**జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు పరిశ్రమలు శాఖ మంత్రి టీజీ భారత్ ని కలసి వినతి పత్రం ఇచ్చినరాష్ట్ర కార్యదర్శి గీత మాధురి, బీజేపీ కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డికర్నూలు జిల్లా తుగ్గలి మండలం లో జియో మైసూర్ ప్రైవేట్ లిమిటెడ్ గోల్డ్ మైనింగ్ వారు జొన్నగిరి, బొల్లవానిపల్లె, పగిడిరాయి గ్రామాల పరిధిలో బంగారు వెలికి తీయుటకు అక్కడ ఫ్యాక్టరీ మరియు మైనింగ్ ఏర్పాటు చేశారు దాని వలన బంగారు శుద్ధి చేయడానికి ప్రాణాంతక మైనరసాయనలు వాడుతున్నారు, వాటితో చుట్టూ ఉన్న భూగర్భ జలాలు మరియు గాలి కలుషితం అవుతున్నాయి, భవిష్యత్తు లో అక్కడ గ్రామాలు కాళీ చేయవలసిన పరిస్థితి ఉంది, ఇప్పటికే అక్కడి గ్రామాలలో క్యాన్సర్, కిడ్నీ మరియు అంతుచిక్కని వ్యాధుల బారిన పడుతున్నారు, అక్కడ కనీసం తాగునీటి కి శుద్ధి జలం కూడా లేదు,అక్కడ ఉన్న పంట భూములు పళ్ళ తోటలు బాగా దెబ్బ తినాయి, ప్రజలు వాయు కాలుష్యం వలన అనారోగ్యం పాలవుతున్నారు కావున వెంటనే మైనింగ్ పైన ఫ్యాక్టరీ పైన యాజమాన్యం పై చెర్యలు తీసుకోవాలి అని,కర్నూలు లో నీటి పారుదల శాఖ మంత్రి మరియు కర్నూలు జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడు కి పరిశ్రమలు శాఖ మంత్రి టీజీ భారత్ కి సమస్య వివరించిన, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సురవరం గీత మాధురి బీజేపీ కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు హేమసుందర్ రెడ్డి,ముఖ్యంగా మైనింగ్ పరిసర ప్రాతాలలో ఉన్న పళ్ళు తోటలకు భూగర్భ జలాలు కలుషితం అయి అక్కడ ఉన్న చెట్లు చనిపోయాయి, పంటలు రావడం లేదు అని వెంటనే రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి అని బీజేపీ జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ కోరారు ఈ కార్యక్రమం బోయవాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మురళి నాయ ుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ నాగేశ్వరావు,బీజేపీ సా యి, చలపతి, రామకృష్ణ, మరియు బీజేపీ నాయకులు పాల్గొన్నారు

# ఏపీలో ఏప్రిల్ 1 నుంచి ఎన్టీఆర్ వైద్య సేవ పథకం నిలిపివేత




**వార్తాపత్రిక ప్రతినిధి అనంతపురం :**ఆంధ్రప్రదేశ్‌లో ఏప్రిల్ 1 నుంచి ఎన్టీఆర్ వైద్య సేవ (ఆరోగ్యశ్రీ) పథకం కింద వైద్య సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రైవేట్ ఆసుపత్రుల అసోసియేషన్ తీసుకున్న నిర్ణయం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది.ప్రభుత్వం నుంచి రావాల్సిన దాదాపు 3000 కోట్ల రూపాయల బకాయిలు పెండింగ్‌లో ఉండటం, కొత్తగా అమలు చేయాలనుకుంటున్న 'యూనివర్సల్ హెల్త్ కవరేజ్' (యుహెచ్సి విధానంపై అభ్యంతరాల నేపథ్యంలో ఆసుపత్రుల యాజమాన్యాలు ఈ కఠిన నిర్ణయాన్ని ప్రకటించాయి. గత నాలుగు నెలల్లోనే ఈ బకాయిలు 2500 కోట్ల నుండి 3000 కోట్లకు చేరుకున్నాయని, వీటి చెల్లింపుపై ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పష్టమైన రోడ్ మ్యాప్ అందడం లేదని ఆసుపత్రుల ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం ఏప్రిల్ 1 నుంచి ఇన్సూరెన్స్ మోడల్‌లో తీసుకురావాలని భావిస్తున్న కొత్త విధానంపై ఆసుపత్రులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా 2017 నాటి పాత ప్యాకేజీ ధరలనే ఇప్పటికీ కొనసాగిస్తున్నారని, పెరిగిన వైద్య ఖర్చులు , ఆసుపత్రుల నిర్వహణ భారంతో పాత రేట్లకు వైద్యం అందించడం సాధ్యం కాదని స్పష్టం చేస్తున్నాయి. పాత బకాయిల సంగతి తేల్చకుండా కొత్త ఇన్సూరెన్స్ మోడల్‌లోకి మారితే, ఆ తర్వాత ఆ 3000 కోట్ల బాధ్యత ఎవరు తీసుకుంటారనే ఆందోళన ఆసుపత్రుల యాజమాన్యాలలో నెలకొంది. బకాయిలు అందకపోవడంతో చిన్న చిన్న ఆసుపత్రులు మూతపడే స్థితికి చేరుకున్నాయని, ఆర్థికంగా తాము తీవ్రంగా దెబ్బతింటున్నామని అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ విజయ్ కుమార్ హెచ్చరించారు. ప్యాకేజీ ధరలను సవరించి, బకాయిలను వెంటనే విడుదల చేయకుండా ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్తే రోడ్డెక్కి పోరాడతామని ఆసుపత్రుల సంఘం హెచ్చరించింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

**– బోయ లింగస్వామి మాదిగ**



**చౌటుప్పల్, మార్చి 31,(వార్త పత్రిక);**కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యమకారులకు 250 గజాలు చొప్పున ఇంటి స్థలం ఇచ్చి, ఇల్లు నిర్మించి ఇవ్వాలి, అలాగే పెన్షన్లు కూడా ఇస్తామన్న హామిని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని తెలంగాణ ఉద్యమకారుడు బోయ లింగస్వామి మాదిగ ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ పథకాలలో కూడా రాయితీలు కల్పించాలని కోరారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ కాలంలో అనేక కేసులు, లాఠీ దెబ్బలు, జైళ్లను సైతం అనుభవించి ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగి ఆర్థికంగా చాలా నష్టపోయామని అన్నారు.అలాగే గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యమకారులకు చాలా అన్యాయం జరిగిందని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడం సంతోషించదగ్గ విషయం అని, అలాగే ఇచ్చిన మాట కూడా నిలబెట్టుకొని ఉద్యమకారులను ఆదుకోవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉన్నదని ఆయన అన్నారు

## నాగార్జున గ్రూప్ స్కూల్స్ గ్రాడ్యుయేషన్ వేడుకలు పాల్గొన్న మాజీ కౌన్సిలర్ ఉషారాణి






**వార్తాపత్రిక గండిపేట్ :**నాగార్జున గ్రూప్ ఆఫ్ స్కూల్స్ శారద విద్యానికేతన్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా ఎంఈఓ నిరంజన్ రెడ్డి, కౌన్సిలర్ ఉషారాణి , అశోక్ యాదవ్ , జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం రామేశ్వరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా కరెస్పాండెంట్ పూర్ణిమ భరత్ కుమార్ పేరెంట్స్ ని ఉద్దేశించి మాట్లాడుతూచిన్నప్పటినుండే పిల్లలకు మంచినీతి కథలు , పెద్దలపట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యత, మంచి అలవాట్లు, సేవా భావం మొదలైన అంశాలని పెద్దలుగా వారు పాటిస్తూ పిల్లలకు నేర్పాలని సూచించారు,కౌన్సిలర్ ఉషారాణి మాట్లాడుతూ, విద్యార్థులకు చదివే కాకుండా వారికి నచ్చిన అంశంలో డాన్స్ సంగీతం వంటి అంశాలలో ప్రత్యేక శిక్షణను ఇప్పించి వారిని తీర్చిదిద్దాలని సూచించారు.. ప్రీ ప్రైమరీ పూర్తి చేసుకున్న యూకేజీ విద్యార్థులకు ఘనంగా గ్రాడ్యుయేషన్ ను ముఖ్య అతిథులు నిర్వహించారు.. ఎంఈఓ నిరంజన్ రెడ్డి గ్రాడ్యుయేషన్ డ్రెస్ లో ఉన్న యూకేజీ విద్యార్థుల్ని , వారి ఆటపాటలను , అభినందించారు.. చైర్మన్ భరత్ కుమార్ సార్ చేతుల మీదుగా యూకేజీ విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానం జరిగింది ఈ కార్యక్రమంలో యూకేజీ విద్యార్థుల పేరెంట్స్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ని ఘనంగా సన్మానించిన జువ్వడి కృష్ణారావు



**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు ఇటీవలే రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు రాష్ట్ర రాజధాని హైదరాబాదులో కలిసి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల అమలుకు సహకరించాల్సిందిగా కృష్ణారావు నరేందర్ రెడ్డి ని కోరారుఎంపీ సానుకూలంగా స్పందించినట్లు జువ్వడి కృష్ణరావు పేర్కొన్నారు

## బంగారు మైసమ్మ తల్లి జాతరలో పాల్గొన్న బీజేపీ నాయకులు



**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, మార్చి 31:**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని మెట్టుకాన్ గూడ రాజీవ్ గాంధీ నగర్‌లో శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ తల్లి అమ్మవారి జాతర వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ జాతరలో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో-కన్వీనర్, మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి, సూరారం డివిజన్ మాజీ కార్పొరేటర్ బట్ట పాలకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువ నాయకులు రావుల పృథ్వి, శ్రీనివాస్ రెడ్డి, పరుష శ్రీనివాస్ యాదవ్, భరత్ కుమార్, మురళీకృష్ణ, భాస్కర్, మంజునాథ్ తదితరులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మణికొండ నాయకులు తలపెట్టిన ప్రజలతో ప్రజలకోసం కార్యక్రమములో..



**వార్తాపత్రిక గండిపేట్:** మణికొండ భారత రాష్ట్ర సమితి నాయకులు తలపెట్టిన ప్రజలతో ప్రజల కొరకు భాగముగా ప్రజాభి ప్రాయ సేకరణ నిమిత్తం ల్యాంకో హిల్స్ దగ్గరలో గల ఎల్లమ్మ చెరువు పరిశీలనార్థం వెళ్ళడం జరిగినది అసలుకు ప్రకృతి సిద్ధమైన గురుత్వాకర్షణ శక్తితో, జల ప్రవాహం గొలుసు కట్టు విధానంగా దుర్గం చెరువు, మల్కం చెరువు, ఖాజాగూడా చెరువు, ఎల్లమ్మ చెరువు, బుల్కాపూర్ నాలా, పందెం వాగు, ఇబ్రాహీం బాగ్ ల గుండా మూసినది లోకి చేరేవి,మణికొండ సర్వే నంబర్ 215 లో 22 ఎకరాల 26 గుంటలుగా ఉన్న మణికొండ ఎల్లమ్మ చెరువు పరిసర ప్రాంతాల లోనీ బఫర్ జోన్ స్థలాలు కాస్త బిల్డర్ల ఆక్రమణలకు గురయి కుంచించుకు పోయినవని, 7 వ్యవసాయ భావులు మొత్తంగా కను మరుగైనవని స్థానికులు వాపోయారు. ప్రస్తుతము ఎల్లమ్మ చెరువు కాస్తా డ్రైనేజీ మురుగు నీటితొ నిండి వున్నదని, చెరువు పారుదల అలుగు ఏమో మురుగు నీటి పారుదల పైపుగా మారడం జరిగినదని స్థానికులు తెలియ జేసినారు,సహజ సిద్ధమైన మణికొండ ఎల్లమ్మ చెరువు విషయమై హైడ్రా అధికారులు స్పందించి సర్వే చేసి హద్దు బందులు నిర్ణయించి సంబంధిత ప్రభుత్వ స్థలాలను కాపాడుతూ ప్రజల కోరిక మేరకు సుందరీకరణ చేసిన ఎడల ఒక ఆకర్షణీయమైన స్థలముగా పేరు ప్రఖ్యాతలు పొందుతుందని కావున ఆ దిశగా ముందుకు సాగాలని స్థానికులు రామ్ రెడ్డి, రాఘవ రెడ్డి, డీ.లక్ష్మణలతో తది తరులు విన్నవించుకోవడం జరిగినది. స్థానికుల కోరిక చెల్లుబాటు కానిచో మిగిలిన చెరువు ఏక మొత్తంగా అన్యాక్రాంత మౌతుందని హెచ్చరిస్తూ వెంటనే సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం కదలి సుందరీకరణ పనులు చేపట్టాలని బి.ఆర్.ఎస్ నాయకులు సీతారం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్,
భాను చందర్, మహమ్మద్ ఆరిఫ్, విజయ లక్ష్మీ, సుమనళిని, రాజేంద్ర ప్రసాద్, చెరుకూరి బాలాజీ, చంద్రశేఖర్ తది తరులు డిమాండ్ చేశారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి గోవిందరావుపేట మండల మెడికల్ షాప్ అసోసియేషన్ తరపున కొన్ని మందులు స్పాన్సర్



**ములుగు జిల్లాదప్రతినిధి వార్త పత్రిక :** గోవిందరావుపేటమండలం ఆదరణ గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి సంఘం సభ్యులు కందాల తిరుపతి మెడికల్ షాపు అసోసియేషన్ ప్రెసిడెంట్ మధు ప్రధాన కార్యదర్శి ధనుంజయ్ క్యాషియర్ సునీల్ సుమన్ తదితరులు పాల్గొన్నారు

# డీఈఓ ని కలసిన బిజెపి నాయకులు నీరుడు పవన్ సాయి...



**వార్తాపత్రిక గండిపేట్:** మండల పరిధిలోని బండ్లగూడ జాగీర్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని గవర్నమెంట్ పాఠశాలో ఉన్న ముఖ్య సమస్యల గురించి మంగళవారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కిస్మత్ పూర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు నీరుడు పవన్ సాయి, జిల్లా విద్యాశాఖ అధికారి సుధీంద్ర రావుని మరియు,మండల్ విద్యాశాఖ అధికారి నిరంజన్ ని,కలిసి బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో (10వ) పదవ తరగతి వరకు పాఠశాలను ఏర్పాటు చేయవలసిందిగా మరియు కిస్మత్ పూర్ ప్రైమరీ స్కూలును తెలుగు మీడియం నుండి -- ఇంగ్లీష్ మీడియంకు -- మార్చగలరని -- కోరుతూ వినతి పత్రాన్ని అందచేయడం జరిగింది దీనికి డీఈవో, ఎంఈఓ సానుకూలంగా స్పదించడం జరిగింది త్వర లోనే ఈ రెండు ముఖ్య సమస్యలు పరిష్కారం అవుతాయి అన్ని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

# కొత్త సూగయ్య, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ సేవలు వెలకట్టలేనివి..

**- ఉచిత మజ్జిగ, అంబలి కేంద్రం ప్రారంభించిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి**




**వార్త పత్రిక నారాయణపేట జిల్లా,, మక్తల్ పట్టణంలోని :**కొత్తసూగయ్య, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 28వ సంవత్సర వార్షిక మజ్జిగ అంబలి కేంద్రంను మఖ్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక డెయిరీ క్రీడా మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి చేతుల మంగళవారం ప్రారంభించారు. కొత్త సూర్యనారాయణగుప్తా ఆధ్వర్యంలో సోదరులు కొత్త శ్రీనివాస్ గుప్తా, కొత్త జగదీశ్ గుప్తా, కొత్త నర్సిములు గుప్తా, డాక్టర్ కిరణ్ తదితరుల సమక్షంలో కొత్తసూగయ్య, రత్నమ్మ చిత్రపటాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం, ప్రజలకు ఉచిత మజ్జిగ, అంబలి కేంద్రంను ప్రారంబించారు. గత 27 సంవత్సరాల నుంచి అంబలికేంద్రంను మఖ్తల్ పట్టణంలో కొత్త సూగయ్య, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని, దీంతోపాటు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని మంత్రి వాకిటి శ్రీహరి కొనియాడారు. బీదవారి పెళ్లిళ్లకు, పుస్తెలు, మెట్టలు, బట్టలు, బియ్యం తదితర వస్తువులు పంపిణీ చేస్తున్నామని కొత్త సూర్యనారాయణ గుప్తాతెలిపారు. పేదవిద్యార్థులు చదువుకునేందుకు ఆర్థికసాయం సైతం అందిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా సేవాకార్యక్రమాలు చేపడుతున్న కొత్త సూర్యనారాయణగుప్తా, సోదరులకు పలువురు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నేతలు బాలక్రిష్ణారెడ్డి,లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు, బి.చంద్రకాంత్ గౌడ్, బి కొండయ్య, రాజుల ఆశిరెడ్డి , గణేష్, కట్టా సురేశ్ గుప్తా, కోళ్ల వెంకటేశ్, దేవరింటి నరసింహారెడ్డి, గోలపల్లి నారాయణ, చిన్న హనుమంతు, బి. నర్సింలు, అన్వర్, మనన్, కావలి ఆంజనేయులు, వల్లంపల్లి లక్ష్మణ్, నీలప్ప, రహీంపటేల్, పి.రంజిత్ రెడ్డి ,శుభోదయ రాములు, మందుల నరేందర్, రవికుమార్, అమర్, కల్లూరి గోవర్దన్,
చందాపూర్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా సీఎం సహాయనిధి

**- నియోజక వర్గ ఇన్ ఛార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి**



**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, మార్చి 31:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ నాయకులు కొలన్ హన్మంత్ రెడ్డి.కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హన్మంత్ రెడ్డి ని సంప్రదించారు. సమస్యలపై హన్మంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా శస్త్రచికిత్సలకు అవసరమైన ఆర్థిక సహాయం మంజూరు చేయించారు.ఈ సందర్భంగా బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.నిజాంపేట్, రాజీవ్ గృహ కల్ప వాసి విజయ ఏనుగులకు 19,000,వాసుదేవ రెడ్డి పోలీస్ 60,000, రాజేశ్వర్ రెడ్డి 60,000,పోచారం కీర్తి 44,500
సూరారం వాసి యలం వినోదా 60,000, అందజేశారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తోందని, అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 130 డివిజన్ అధ్యక్షుడు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ నాయకులు రాంచందర్, నర్సింహా గౌడ్, కొలన్ జీవం రెడ్డి, సీతారామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బల్ రెడ్డి, లక్ష్మణ్, పోచారం ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం

**- ప్రారంభించిన పురపాలక చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్**



**చౌటుప్పల్, మార్చి 31,(వార్త పత్రిక) :**చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు ప్రజల విద్యుత్ సమస్యల పరిష్కారానికి మున్సిపల్ యంత్రాంగం కీలక అడుగు వేసింది. వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్ మంగళవారం ఘనంగా ప్రారంభించారు.ముఖ్యంగా గృహిణులు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లగా, స్పందించిన అధికారులు యుద్ధప్రతిపాదికన నూతన ట్రాన్స్ఫార్మర్ను మంజూరు చేయించి ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వార్డు వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్ మాట్లాడుతూ మున్సిపాలిటీలోని ప్రతి వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యంనీ. 19వ వార్డులో విద్యుత్ సమస్య లేకుండా చేయడమే కాకుండా, రాబోయే రోజుల్లో అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్,12వ వార్డు కౌన్సిలర్ పాక చిరంజీవి, మోగుదాల రమేష్ గౌడ్, ఎస్ కే జానీ బాబు, దేప రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ డైరెక్టర్ బాబు శ్రీకాంత్ గౌడ్, విద్యుత్ శాఖ ఏఈ సతీష్ కుమార్,వర్కాల రాము గౌడ్, ఇప్ప వెంకటేష్, మలిగే మల్లేష్, రవితేజ, తదితర నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు

# గిరిజన ప్రాంత సమస్యలపై అసెంబ్లీలో చర్చ చేయాలి వనవాసి కళ్యాణ పరిషత్

**ములుగు జిల్లా (ప్రతినిధి) వార్త పత్రిక :** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కొరకు ఏర్పాటు చేసినా అసెంబ్లీ సమావేశంలో గిరిజన ప్రాంత సమస్యల పరిష్కారం కోసం ఆప్రాంతం నుండి ఎన్నిక కాబడిన ప్రజాప్రతినిధులు మాట్లాడవలసిన అవసరం ఉన్నదని ఆ ప్రాంత ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు మాట్లాడుతున్నారుఇక్కడి ప్రాంతంలోని విద్యార్థులకు, చదువ ుకున్న యువతకు, విద్యా ఉద్యోగ అవకాశాలు పూర్తిగా మోడు బారిన చెట్టుల, భవిష్యత్తు ఆగమే గోచరంగా కనిపిస్తున్నది. ఈ ప్రాంతంలోనే ప్రజలకు ప్రత్యేకమైనటువంటి రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి చర్చ జరగడం లేదు, వాటి అమలు చేసే ఆలోచన లేకుండానే ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు ఈ ప్రాంత ప్రజలను ఓటు బ్యాంకుగా చూస్తూ, ఇక్కడున్నటువంటి అపారమైన నిధి నిక్షేపాలను వాడుకుంటూ, తెలంగాణ అభివృద్ధిలో పాలుపంచుకుంటున్నారు కానీ వారికి న్యాయంగా రాజ్యాంగపరమైన హక్కులు చట్టాలు ఎన్ని ఉన్నా గాని వాటిని అమలు చేయకపోతే ఈ ప్రాంతంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళిలా అక్కడలాగనే కనిపిస్తుంది. ఈ ప్రాంతంలోని యువత తాము గెలిపించుకున్న ప్రజాప్రతినిధులు తమ యొక్క అభిష్టాలను నెరవేరుస్తారు అని కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు తప్ప ఫలితం మాత్రం శూన్యం

గత ప్రభుత్వాలు, పరిపాలనలో ఉన్న ఈ ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజల గురించి చర్చ చేసిన సందర్భంగా దాఖలాలు అసెంబ్లీలో ఎక్కడ కూడా కనిపించకపోవడం ఎంతో శోషనియమైన ఏమైనా విషయం. ఈ ప్రాంత రాజ్యాంగాన్ని ఈ ప్రజలకు అనుకూల ంగా అమలు చేయనప్పుడు ఇది ప్రజాస్వామ్యం ఎలా అవుతుందని నిరుద్యోగ యువత వాళ్ళ తల్లిదండ్రులు



ఆక్షేపిస్తున్నారు. ఈ ప్రాంతానికి సంబంధించిన ఉద్యోగ, ఉపాధి, వ్యవసాయం రంగాలలో అమలు చేయకదరిదాపుగా కొన్ని ఏళ్లు గడుస్తున్నాయి, ఇక్కడ ఉన్నటు వంటి హక్కులు చట్టాలు నిర్వీర్యమై నీరు కారిపోతున్నాయి అలాంటప్పుడు ఈ ప్రాంతంలో అభివృద్ధి ఎలా జరుగుతుందని ప్రశ్నిస్తున్నారు.

ఈ ప్రాంతంలో ఉండే ఐటీడీఏలు అలంకారప్రాయంగా మాత్రమే కనిపిస్తున్నాయి కానీ అక్కడ నుండి గతంలో జరిగిన వైభవ పరిపాలన నేడు కాన రావట్లేదని, అభివృద్ధి జరగట్లేదని, సమస్యల పరిష్కారం దొరకక ఈ ప్రాంతం నానా నరకయాతన అనుభవిస్తుంది దీనికి ముగింపు పలకవలసిన ఆవశ్యకతను ఎంతైనా ఉంది. ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు అధికారులు కృషి చేయవలసిన అవసరం ఉందని కోరుకుంటున్నారు. ఈ స్వయం ప్రతిపత్తి సంస్థల మీద పెట్టుకున్న ఆశలు సన్నగిల్లి అరాకొర బ్రతుకులతో జీవితాన్ని వెల్లతీస్తున్నారు. ప్రజాస్వామ్యం బ్రతికి ఉండాలి అంటే తప్పకుండా రాజ్యాంగం యొక్క స్ఫూర్తిని కలిగించే చట్టాలను హక్కులను అమలు చేయవలసిన అవసరం ఉన్నది కాబట్టి ఈ ప్రాంతం గురించి తప్పకుండా అసెంబ్లీలో చర్చ జరగాల్సిన అవసరం ఉన్నది.

విద్యాభివృద్ధిలో ఆశించిన పురోగతి లేకపోవడం, ఆరోగ్య సదుపాయాలలో నూతన టెక్నాలజీ అమలు, ఆర్థిక అభివృద్ధి కోసం నూతన పథకాల రూపకల్పన, అడవి, వనరుల అభివృద్ధి, నిరుద్యోగుల ఉపాధి ఉద్యోగ కల్పన, ఐటిడిఏ ల సింగిల్ లయన్ అడ్మినిస్ట్రేషన్, 29 శాఖలలో రిజర్వేషన్ అమలు ఆపై ట్రైబల్ అడ్వైజర్ కమిటీ తీర్మానం పలు అంశాలపై ప్రజలకు సమాధానం చెప్పవలసి ఉంది. అటవీ హక్కుల చట్టం దుర్వినియోగం, పైసా చట్ట నీరు కార్చడం, మొదలగు అంశాలపై అసెంబ్లీ సమావేశంలో స్పష్టత రావాలని ప్రజలు కోరుకుంటున్నారు

డాక్టర్ మైపతి సంతోష్ కుమార్
వనవాసి కళ్యాణ పరిషత్ ములుగు జిల్లా కార్యదర్శి

# అగ్నిప్రమాద బాధితులకు అండగా ఎమ్మెల్యే

**- గాజుల రామారం లో కాలిపోయిన గోదామును సందర్శించిన వివేకానంద**

**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, మార్చి 31:** గాజుల రామారం డివిజన్లో విద్యుత్ షార్ట్సర్క్యూట్ కారణంగా అగ్నికి ఆహుతైన గోదామును బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సందర్శించి బాధితుడికి ధైర్యం చెప్పారు.125 గాజుల రామారం డివిజన్ పరిధిలోని చంద్రగిరి నగర్లో ఇటీవల విద్యుత్ షార్ట్సర్క్యూట్ కారణంగా "క్రియేటివ్ ఈవెంట్స్" కార్యాలయ గోదాం అగ్నికి ఆహుతైన విషయం తెలిసిందే.

ఈ ఘటన స్థలాన్ని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సందర్శించి, ఈవెంట్స్ నిర్వాహకుడు వన్మాల రాకేష్ను పరామర్శించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రమాదంలో జరిగిన



ఆస్తి నష్టాన్ని అంచనా వేసి బాధితుడికి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇమ్రాన్ బేగ్, తెలంగాణ సాయి, సుంకరి



చందు, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, దూలప్ప, చంద్రశేఖర్ గౌడ్, ఉపేందర్, ఆంజనేయులు, బోయిని మహేష్, సుంకరి శివ, రాములు గౌడ్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, సంగమేష్, హమీద్, శ్రవణ్, సయ్యద్ రంజాన్, ప్రసాద్, జునైద్, శివా నాయక్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నల కుటుంబాల్లో వెలుగులు

- నేటి ( ఏప్రిల్ 1) నుంచి ఉచిత విద్యుత్ అమలు
- మగ్గం నేతన్నలకు 200 యూనిట్లు
- మర మగ్గం నేతన్నలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్
- ఏడాదికి రూ.150 కోట్ల వ్యయం
- ఏడాదికి మగ్గం నేతన్నలకు రూ.8,640లు,
- మర మగ్గం నేతన్నలకు రూ.21,600లు ఆదా
- రాష్ట్ర వ్యాప్తంగా క్లస్టర్లు, మినీ కస్టర్ల ఏర్పాటు ధర్మవరంలో రూ.38.31 కోట్లతో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ పిఠాపురంలో రూ.12 కోట్లు, మంగళగిరిలో రూ.22.35 కోట్లతో ప్రత్యేక హ్యాండ్లూమ్ ప్రాజెక్టుల ఏర్పాటులి చేనేత సహకార సంఘాలకు బకాయిల చెల్లింపులు
- త్వరలో నేతన్న భరోసా పథకానికి శ్రీకారంఆప్కోలో డిజిలైజేషన్ కు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు నేతన్నల ఆరోగ్య రక్షణకుయూనివర్సల్ హెల్త్పాలసీ



**వార్త పత్రిక ప్రతినిధి అనంతపురం :**నేతన్నల గౌరవప్రద జీవనమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవితరాష్ట్రంలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోంది. నేతన్నలకు వ్యక్తిగత లబ్ధి కలిగించేలా ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరో పరిశ్రమ అభివృద్ధికి పాలసీలు తీసుకొస్తోంది. ఆనాడు అన్న ఎన్టీఆర్ కూడు, గూడు, గుడ్డ నినాదంతో చేనేత రంగానికి అండగా నిలిచారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు చేనేత రంగ అభివృద్ధికి ఎన్నో ప్రణాళికలు రూపొందిస్తూ వస్తున్నారు. నూతన టెక్స్ టైల్స్ పాలసీలు అమలు చేయడం, మెగా క్లస్టర్లు, టెక్స్ టైల్స్ పార్కులు ఏర్పాటు చేయడంతో పాటు నేతన్నలకు వ్యక్తిగత లబ్ధి కలిగేలా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. దీనిలో భాగంగానే బుధవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షా నాలుగు వేల చేనేతల కుటుంబాలకు మేలు కలిగే ఉచిత విద్యుత్ పథకానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. ఈ పథకం ద్వారా ఏటా రూ.150 కోట్ల భారం ప్రభుత్వంపై పడనుంది.

కూటమి రాకతో చేనేతకు మహర్దశజగన్ ప్రభుత్వ తీరుతో పూర్తిగా నిర్వీర్యమైపోయిన చేనేత రంగానికి 2024లో సీఎం చంద్రబాబు ఏర్పాటుతో మహర్దశ ప్రారంభమైంది. నేతన్నలకు ఏడాది పాటు ఉపాధి కల్పనే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు ప్రణాళికలు అమలు చేస్తున్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కింద 92,724 మంది నేతన్నలకు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెన్షన్ మొత్తం పెంచారు. చేనేతలకు త్రిఫ్ట్ కింద ప్రభుత్వ వాటాను 8 నుంచి 16 శాతానికి పెంచారు. ఈ పథకం కింద ప్రతి బడ్జెట్ లోనూ రూ.5 కోట్లు చొప్పున కేటాయిస్తూ వస్తున్నారు. క్యాష్ క్రెడిట్ కార్డులతో సహకార సంఘాలకు బ్యాంకు రుణాలు అందజేస్తున్నారు. స్మాల్ క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం(ఎస్.డి.పి.) కింద 10 చిన్న క్లస్టర్లను మంజూరు చేశారు. 15 శాతం రాయితీపై నూలు సబ్సిడీ పథకం అమలు చేస్తున్నారు. 2,640 మంది చేనేత కార్మికులకు ముద్ర పథకం కింద రూ.24.43 కోట్లు అందజేశారు. చేనేత వస్త్రాల అమ్మకాలు పెంచేలా చర్యలు తీసుకుంటూ, రాష్ట్ర వ్యాప్తంగా చేనేత ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేస్తున్నారు. 2024 ఏప్రిల్ నుంచి 109 ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు రూ.78.73 కోట్ల నగదు పరపతి సౌకర్యం కల్పించాం. నేతన్నల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. దీనిలో భాగంగా యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా నేతన్నల ఆరోగ్య రక్షణకు చర్యలు తీసుకుంటున్నారు. త్వరలోనే నేతన్న భరోసా పథకం కింద చేనేతలకు రూ.25 వేల ఆర్థిక సాయం అందించనున్నాం. గత వైసీపీ ప్రభుత్వం కంటే అదనంగా రూ.వెయ్యిలు ఇవ్వనున్నారు. చీరాలలో నేతన్నల ఆదాయంతో పాటు చేనేత ఉత్పత్తుల పెంపుదలకు జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్(ఎన్ఆర్ఎల్ఎం) కింద రూ.4.17 కోట్లు మంజూరయ్యాయి. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం(ఎన్.హెచ్.డి.పి)లో భాగంగా ధర్మవరంలో రూ.38.31 కోట్లతో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేస్తున్నారు. పిఠాపురంలో రూ.12 కోట్లు, మంగళగిరిలో రూ.22.35 కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టుల ఏర్పాటు చేయబోతున్నారు. రాష్ట్రంలో చిన్న క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం(ఎస్.సి.డి.పి)లో భాగంగా రూ.10.44 కోట్లతో పది క్లస్టర్లను మంజూరయ్యాయి. సహాయక క్లస్టర్లతో పాటు ఇతర క్లస్టర్లకు కూడా ఆర్థిక సాయం చేస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నారు. చేనేత రంగ అభివృద్ధి కోసం ముడి సరుకులపై సబ్సిడీ, నెట్ ఫండ్ అందజేస్తూ, ఆధునిక డిజైన్లపై శిక్షణ అందిస్తున్నారు. పనిముట్ల కొనుగోలుకు 90 శాతం వరకు సబ్సిడీతో అందజేస్తున్నారు.

కూటమి ప్రభుత్వ ప్రోత్సాహంతో ఏపీ చేనేత రంగం అభివృద్ధి పథంలో దూసుకెళుతోంది. 'వన్ డిస్ట్రిక్ట్ -- వన్ ప్రొడక్ట్' పథకం కింద రాష్ట్రానికి వచ్చిన 10 అవార్డులలో 4 అవార్డులు చేనేత రంగానికే దక్కడం విశేషం. ఆప్కోలో డిజిటలైజేషన్ చేపట్టినందుకు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు లభించింది. ఫోన్ పే ద్వారా వస్త్రాలు కొనుగోలు, విధుల్లో పారదర్శకతకు ముఖాధారిత హాజరు, కొనుగోలు చేసిన వస్త్రాలకు కంప్యూటర్ బిల్లింగ్ వంటి ఎన్నో సాంకేతికతను ప్రవేశపెట్టాం. ఈ కామర్స్ సంస్థల ద్వారా వినియోగదారుల ఇళ్లకు నేరుగా చేనేత వస్త్రాలను ఆప్కో ద్వారా డోర్ డెలివరీ చేస్తున్నారు. ఆప్కో చేపట్టిన సంస్కరణలతో చేనేత అమ్మకాలు పెరిగాయి. ఈ నేపథ్యంలో ఆప్కో చేపట్టిన డిజిటిలైజేషన్ కు కేంద్ర ప్రభుత్వం స్కోచ్ అవార్డు ప్రకటించింది.

ఉచిత విద్యుత్ నేతన్నలకు ఆర్థిక పరిపుష్టినేతన్నల కుటుంబాల్లో వెలుగులు నింపేలా కూటమి ప్రభుత్వం కీలకమైన ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం చుడుతోంది. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. మగ్గంపై నేసే నేతన్నలకు 200 యూనిట్లు, పవర్ లూమ్ మగ్గాల నేతన్నలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయబోతున్నాం. ఈ పథకం ద్వారా ఏడాదికి మగ్గం నేతన్నలకు రూ.8,640లు, మర మగ్గం నేతన్నలకు రూ.21,600లు ఆదా అవుతుంది. 1, 04,000 మంది చేనేత కుటుంబాలు ఉచిత విద్యుత్ పథకం ద్వారా లబ్ధి పొందుతాయి. ఈ పథకం అమలైతే నేతన్నలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందనడంలో సందేహం లేదు.

నేతన్నలకు గౌరవప్రద జీవనమే లక్ష్యంగత ప్రభుత్వ తీరు వల్ల ఆప్కో నష్టాల్లో కూరుకుపోయింది. ఆప్కో పేరుతో కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.120 కోట్లను గత ప్రభుత్వం తీసుకొచ్చి, పక్కదారి పట్టించింది. దీనివల్ల ఆప్కో సంస్థ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత ఆప్కోను గాడిలో పెడుతున్నాం. చేనేత సహకార సంఘాల బకాయిలను చెల్లిస్తున్నాం. చేనేత వస్త్రాలపై ఆప్కో, చేనేత సంఘాలకు జీఎస్టీ మినహాయింపు చేయాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నాం. చేనేత వస్త్రాల అమ్మకాలు పెంచేలా ప్రత్యేక ఎగ్జిబిషన్లు నిర్వహించి 40 శాతం, 50 శాతం డిస్కౌంట్లలో చేనేత ఉత్పత్తులు విక్రయిస్తున్నాం. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ఆప్కో షో రూమ్ ల్లో అమ్మకాలు పెరిగాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేష్, ఆయన సతీమణి నారా బ్రాహ్మణి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేనేత వస్త్రాలను ధరిస్తూ కళాకారులను ప్రోత్సహిస్తున్నారు. ప్రతి పండుగకు, వారానికోసారి రాష్ట్ర ప్రజలందరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి కళాకారులకు తోడ్పడాలని పిలుపునిస్తున్నారు. ఉచిత విద్యుత్ నేతన్నలకు మరింత ఆర్థిక దన్ను లభించనుంది. మా కూటమి ప్రభుత్వ లక్ష్యం ఒక్కటే.. చేనేత కుటుంబాలు గౌరవమైన, ఆర్థిక భరోసాతో కూడిన జీవనం సాగించడం. ఇందుకోసం ఎన్ని కోట్లయినా వెచ్చించడానికి సిద్ధంగా ఉన్నాం.

## మహాలక్ష్మి పథకం ఒక విప్లవం - రూ. 10 వేల కోట్ల మైలురాయిని చేరడం హర్షణీయం, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్






**వార్తాపత్రిక గండిపేట్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి' ఉచిత బస్సు ప్రయాణ పథకం అద్భుత విజయానికి ప్రతీకగా శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9, 2023న ప్రారంభించిన మహాలక్ష్మి పథకం, నిన్నటి తో(మార్చి 30, 2026) 10,000 కోట్ల రూపాయల విలువైన ఉచిత ప్రయాణాల మైలురాయిని విజయవంతంగా అధిగమించింది,ప్రతిరోజూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ఐదుగురు సాధారణ మహిళా ప్రయాణికులను ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రత్యేకంగా శాలువాలతో సన్మానించి, వారిని అభినందించారు. పథకం విజయవంతమైన సందర్భంగా ఎమ్మెల్యే, ఆర్టీసీ అధికారులు మరియు మహిళలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాట్లాడుతూ "మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం నేడు దేశానికే ఆదర్శంగా నిలిచింది. డిసెంబర్ 9, 2023 నుండి నేటి వరకు కోట్ల మంది మహిళలు సురక్షితంగా, ఉచితంగా ప్రయాణించడం గర్వకారణం. శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో ఈ విజయోత్సవాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉంది. మహిళా శక్తికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది."ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఐవీ స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో మహిళా ప్రయాణికులు పాల్గొన్నారు...

## ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారాలమ్మ

- పెట్రోల్ బంక్ వద్ద
- ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు (పెట్రోల్ కొరకు)
- ప్రతిరోజు ఉదయం 8, గంటల లోపు టూ వీలర్స్ ఆటోలు మ్యాజిక్కులు లారీలు ట్రాక్టర్లు జీపులు జెసిపిలు
- టాటా మ్యాజిక్ లు తప్పని ఇబ్బందులు



**ములుగు జిల్లా (ప్రతినిధి) వార్త పత్రిక :**స్థానిక గ్రామ ప్రజలకు జాతరకు వచ్చే భక్తులకు ఉద్యోగస్తులకు వాహనాదారులకు పెట్రోల్ బంకు వద్ద చాలా లేటుగా ఓపెన్ చేస్తున్నారు ఎందుకు ఆలస్యంగా ఓపెన్ చేస్తున్నారు అని అడుగుతే సమాధానము లేదు అహంకారంగా ఉంటున్నారు నిత్యం భక్తులు రోజు వస్తూ పోతూ ఉంటున్నారు భక్తులకు పెట్రోల్ లేక ఇబ్బంది పడుతున్నారు టూ వీలర్స్ లారీలు ఆటోలు జీపులు టాటా మ్యాజికులు చాలా వాహనాదారులు ఇబ్బందులు పడుతున్నారు పెట్రోల్ గురించి వివిధ రకాలుగా ఆరోపణలు వస్తున్నాయి స్థానికంగా ఉండే ప్రజలు ఉదయం డ్యూటీకి పోయే వాళ్ళకు పెట్రోల్ లేక ఇబ్బంది పడుతున్నారు లోకల్ ప్రజలు పెట్రోల్ లేక ఇబ్బంది పడుతున్నారు పెట్రోల్ బంకు చుట్టూ ఉన్న గ్రామాలు తాడ్వాయి పెట్రోల్ బంకు గాని పసర పెట్రోల్ బంకు గాని గోవిందరావుపేట పెట్రోల్ బంకు గాని పోయి పెట్రోల్ కొరకు పోయి పట్టుకుని వస్తున్నారు ప్రజలకు తప్పని బాధలు ఇది నిజం స్థానిక ప్రజలు జాతరకు వచ్చే భక్తులు ఆరోపణలు చేస్తున్నారు


## ఉద్యోగ విరమణ మహోత్సవం
### ఆదర్శ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ తనూజ



**చౌటుప్పల్ , మార్చి 31,(వార్త పత్రిక) :**వేల మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన లక్ష్మీ తనూజ ఆదర్శ ప్రధానోపాధ్యాయురాలని చౌటుప్పల్ మండలం విద్యాధికారి గురువారావు అభినందించారు. చౌటుప్పల మండలం దండు మల్కాపురం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ తనూజ (ఎఫ్ఏసి ) ఉద్యోగ విరమణ సందర్భంగా మంగళవారం నిర్వహించిన సన్మాన అభినందన సభలో ఆయన ప్రసంగించారు. ఉపాధ్యాయురాలిగా 43 ఏళ్ల పాటు సేవలందించి, వేల మంది విద్యార్థులను తీర్చిదిద్ది, తెలుగు భాష సంరక్షణ కోసం కృషిచేసిన లక్ష్మీ తనూజ ఆదర్శప్రాయురాలని కొనియాడారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో సన్మాన పత్రం సమర్పించి ఘనంగా సన్మానించారు.మండలంలోని అన్ని జెడ్పి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పి ఆర్ టి యు నాయకులు, లక్ష్మీ తనూజ బంధుమిత్రులు పాల్గొని ఆమెను సన్మానించారు. పాఠశాల విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ప్రధానోపాధ్యాయురాలిని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు

# కొందుర్గు పిహెచ్‌సీలో సంచలన స్కాం

- జీతం తండ్రికి విధులు కుమారుడికి






**వార్త పత్రిక షాద్ నగర్ మార్చి 31:**ప్రభుత్వ సేవా నియమావళికి విరుద్ధంగా, కొందుర్గు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పరిపాలనా అక్రమాలు చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వెలువడుతున్నాయి. ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగి విధులకు గైర్హాజరై, అతని కుమారుడు అధికారిక పనులను నిర్వహిస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది.ప్రాక్సీ పాలన బహిర్గతంవివరాల ప్రకారం, రెవెన్యూ శాఖ (వీఆర్ఓ కేడర్) నుండి ఇటీవల బదిలీపై కొందుర్గు పిహెచ్‌సీలో జీడీ కంప్యూటర్ ఆపరేటర్‌గా నియమితుడైన కిష్టయ్య తన విధులకు హాజరుకావడం లేదని సమాచారం. ఆయన స్థానంలో ఎటువంటి అధికారిక నియామకం లేని ఆయన కుమారుడు శివ అన్ని ప్రభుత్వ పనులను నిర్వహిస్తున్నాడు.శివ ప్రభుత్వ కంప్యూటర్లు వినియోగించడం, అధికారిక రికార్డులు యాక్సెస్ చేయడం, రోజువారీ పరిపాలనా పనులను నిర్వహించడం వంటి కార్యకలాపాలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.వై వైద్యాధికారి వివాదాస్పద సమర్థనం.ఈ స్పష్టమైన నియమాల ఉల్లంఘనపై ప్రశ్నించగా, పిహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ ఆశ్చర్యకరమైన సమాధానం ఇచ్చినట్లు సమాచారం."కిష్టయ్యకు కంప్యూటర్ పరిజ్ఞానం లేకపోవడం, మాకు ఆపరేటర్ అత్యవసరంగా అవసరం ఉండటంతో ఆయన కుమారుడిని పని చేయనిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నట్లు తెలుస్తోంది.ఈ వ్యాఖ్యలు తీవ్ర విమర్శలకు దారితీశాయి. బాధ్యత గల అధికారి ఇలాంటి అక్రమాన్ని సమర్థించడం పరిపాలనా వ్యవస్థపై అనుమానాలు కలిగిస్తోంది.తీవ్ర ఉల్లంఘనలు ప్రమాదాలు,ఈ ఘటన పలు చట్టపరమైన, నైతిక సమస్యలను లేవనెత్తుతోంది,డేటా భద్రతకు ముప్పు: అనధికారిక వ్యక్తి ప్రభుత్వ మరియు రోగుల సున్నితమైన సమాచారాన్ని యాక్సెస్ చేయడం తీవ్రమైన భద్రతాలోపం.బయోమెట్రిక్ మోసం,బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి అయినప్పటికీ, కిష్టయ్య హాజరుగా ఎలా నమోదు అవుతున్నాడు? ఇది రికార్డుల మార్పిడి సూచిస్తోంది.

బాధ్యత లోపం ఎలాంటి సాంకేతిక లోపం లేదా ఆర్థిక అక్రమం జరిగినా, కుమారుడిపై చర్యలు తీసుకోవడం సాధ్యం కాదు, ఎందుకంటే అతను ప్రభుత్వ ఉద్యోగి కాదు.

ప్రజల్లో ఆగ్రహం చర్యల కోసం డిమాండ్ ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ కార్యాలయం ఒక కుటుంబ వ్యాపారంలా నడుస్తుందా? మేము చెల్లించే పన్నులు అర్హత కలిగిన ఉద్యోగుల కోసం, ప్రాక్సీల కోసం కాదు" అని ఒక స్థానికుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

ఉన్నతాధికారుల మౌనం ప్రజల్లో మరింత అసంతృప్తిని కలిగిస్తోంది. జిల్లా వైద్య ఆరోగ్య అధికారిజిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.తక్షణ విచారణకు పిలుపు ఈ నేపథ్యంలో ప్రజలు కోరుతున్న చర్యలు పిహెచ్‌సీ కార్యకలాపాలపై సమగ్ర విచారణవిధుల పట్ల నిర్లక్ష్యం చూపిన మెడికల్ ఆఫీసర్‌పై కఠిన చర్యలు అనధికారిక గైర్హాజరు, పదవి దుర్వినియోగంపై కిష్టయ్యపై శాఖాపరమైన చర్యలుతక్షణ చర్యలు తీసుకోకపోతే, ఇటువంటి ఘటనలు ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## షాద్ నగర్ చౌరస్తా విస్తరణకు రంగం సిద్ధం
### షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్

- చౌరస్తా ప్రాంగణాన్ని పరిశీలించిన హెచ్ఎండిఏ ఏఈ విశ్వతేజ



**వార్త పత్రిక షాద్ నగర్, మార్చి 31:**ఎంతోకాలంగా షాద్ నగర్ పట్టణ ప్రజలు ఎదురుచూస్తున్న చౌరస్తా విస్తరణ కార్యక్రమం త్వరలోనే ప్రారంభం కానుందని మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ తెలిపారు.మంగళవారం పట్టణంలోని ప్రధాన చౌరస్తాను హెచ్ఎండిఏ శాఖకు చెందిన అసిస్టెంట్ ఇంజనీర్ విశ్వతేజ సందర్శించి ప్రాంగణాన్ని పరిశీలించారు. విస్తరణ పనుల్లో భాగంగా పరిసర ప్రాంతాల పరిస్థితులను సమీక్షించారు.ఈ సందర్భంగా చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్‌తో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కౌన్సిలర్లు మురళీమోహన్ అప్పి, పెంటయ్య, కళ్యాణ్, దిలీప్, అలాగే నాయకులు ముబారక్ అలీ ఖాన్, సాదిక్, వీర్లపల్లి మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.చౌరస్తా విస్తరణ పనులు అన్ని అవసరాలకు అనుగుణంగా, ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్నట్లు చైర్మన్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో పట్టణ అభివృద్ధికి ప్రజలు, వ్యాపారులు పూర్తి సహకారం అందిస్తున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

త్వరలోనే పనులు ప్రారంభమవడంతో ట్రాఫిక్ సమస్యలు తగ్గి, పట్టణ రవాణా సౌకర్యాలు మెరుగుపడనున్నాయని స్థానికులు భావిస్తున్నారు.

## ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడితే కఠిన చర్యలు

# తుగ్గలి ఎస్సై పి ,నరేష్



తుగ్గలి మార్చి 31 (వార్తాపత్రిక):-ఐపీఎల్ మ్యాచ్‌లు జరుగుతున్న నేపథ్యంలో, క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తుగ్గలి ఎస్సై నరేష్ స్పష్టం చేశారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ క్రికెట్ బెట్టింగ్ చట్టవిరుద్ధమని, దీనివల్ల కుటుంబాలు రోడ్డున పడతాయని అప్పులపాలై ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాలు విచ్ఛిన్నమయ్యే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా ఆన్లైన్ బెట్టింగ్ యాప్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని, పిల్లల ప్రవర్తన పై తల్లిదండ్రులు కూడా నిఘా ఉంచాలని కోరారు.
ఎవరైనా బెట్టింగ్‌లకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు.

## రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన

- ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగేంద్ర
- మాజీ జెడ్పిటిసి కె ,వరలక్ష్మి



తుగ్గలి మార్చి 31(వార్త పత్రిక):-రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని సోమవారం ఉండవల్లిలోని లోకేష్ నివాసంలో ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, మాజీ జెడ్పిటిసి కే, వరలక్ష్మి,మర్యాదపూర్వకంగా కలిశారు. దాదాపు అరగంట పాటు వీరిద్దరి మధ్య సంభాషణ జరిగిందని తుగ్గలి మండలం పరిస్థితులను లోకేష్ కి వివరించినట్లు ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, మాజీ జెడ్పిటిసి కే, వరలక్ష్మి,తెలిపారు. ఈ సందర్భంగా తుగ్గలి మండలంలో నీ అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు ఆయన తెలియజేశారు. తుగ్గలి మండలంలో ఉన్న సమస్యలపై దృష్టి సారించి, అభివృద్ధి కి పూర్తి సహకారం కావాలని కోరాగా, నారా లోకేష్ సానుకూలంగా స్పందించినట్లు తుగ్గలి నాగేంద్ర దంపతులు,వివరించారు.

## సూరారంలో ఘనంగా శ్రీ బంగారు మైసమ్మ జాతర



వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, మార్చి 31: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్‌లో తమిళ సోదరులు నిర్వహించిన శ్రీ బంగారు మైసమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.
ఈ ఉత్సవాలకు జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జాతరకు విచ్చేసిన భక్తులకు ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సేవలందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతర ఉత్సవాలు ప్రజల ఐక్యతకు ప్రతీకలని, ఇలాంటి సంప్రదాయ కార్యక్రమాలు మన సంస్కృతిని కాపాడటంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, పాక్స్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, ముకుందరావు, రవికుమార్, డేవిడ్, పూజారి సెల్వరాజ్, అంజి, అశోక్, జగన్, అరుముగం, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఇంటి కలసాకారం కౌన్సిలర్ ఎస్పీ శివ

- నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ
- 26వ వార్డులో ముగ్గురికి ఇళ్ల పట్టాలు అందజేత



వార్త పత్రిక షాద్ నగర్, మార్చి 31:పేద ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న సొంత ఇంటి కల నెరవేరిందని 26వ వార్డు కౌన్సిలర్ ఎస్పీ శివ తెలిపారు. మంగళవారం తన వార్డులో ముగ్గురు లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసినట్లు వెల్లడించారు.ఈ సంద ర్భంగా లబ్ధిదారులకు ఇళ్లకు సంబంధించిన పట్టాలను అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అంది స్తున్న గృహ పథకాలు నిజంగా పేదల జీవితాల్లో మార్పు తీసుకు వస్తున్నాయని ఎస్పీ శివ అన్నారు.లబ్ధిదారుల వివరాలను మీడియాకు వెల్లడించిన ఆయన, ఎనుముల మల్లిక, గంగిశెట్టి పార్వతమ్మ, మినుగుల అభిలాష్‌కు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందజేసినట్లు తెలిపారు.
ఇళ్ల పంపిణీతో లబ్ధిదారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయని, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు.

# రాళ్ల అనంతపురం ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది

- అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి, విద్యార్థులకు యోగా మ్యాట్లు అందజేత



వార్తాపత్రిక ప్రతినిధి కళ్యాణదుర్గం :నేడు కంబదూరు మండలం రాళ్లనంతపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆకస్మిక తనిఖీ చేపట్టారు..తరగతి గదులను, కుంగిపోయిన ఫ్లోర్ లను పరిశీలించి విద్యార్థుల మధ్య కూర్చుని వారి సమస్యలను, భోజనం గురించి, చదువు, పుస్తకాలు, యూనిఫామ్ గురించి అడిగి తెలుసుకోగా విద్యార్థులు మార్నింగ్ స్కూల్ కావున తమకు మధ్యాహ్న 12.30 తరువాత భోజనం పెడుతున్నారని దాని వల్ల మాకు ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు..అనంతరం ప్రతి గదిని, వంటకు వాడే బియ్యం, సరుకులు, కోడిగుడ్లు, వంట గది అందులో నేడు చేసిన వంటను తనిఖీ చేశారు..నేటి మెనూ పులిహోర, టమోటా చెట్ని, ఎగ్ ఫ్రై ఇవ్వాల్సి ఉండగా పులిహోర సరిగా లేదని వంట నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థులతో కలసి ఎమ్మెల్యే సురేంద్రబాబు స్వయంగా ప్లేట్ కడుక్కుని, విదద్యార్థుల మధ్య కూర్చుని భోజనం తిన్నారు..అందులో కూడా నాణ్యత తక్కువగా ఉందని ఇక నుంచైనా మంచిగా చేయాలని, అలాగే ఎగ్ ఫ్రై చేయాల్సి ఉండగా ఉడకపెట్టిన గుడ్డు పెట్టడంతో మెనూ ఎందుకు పాటించలేదని అడగ్గా సమాధానం చెప్పలేదు..అనంతరం గతంలో పాఠశాలను తనిఖీ చేసినప్పుడు విద్యార్థులు తమకు యోగా చేసుకునేందుకు అవసరమైన మ్యాట్లు అందించాలని కోరగా నేడు విద్యార్థులకు 80 యోగా మ్యాట్లు 26 వేల రూపాయల స్వంత నిధులతో అందజేశారు..

# చౌదరిగుడా గ్రామపంచాయతీ అభివృద్ధికి బాటలు

- రూ. 29 లక్షల వ్యయంతో నిర్మించిన సి.సి. రోడ్లు
- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



వార్త పత్రిక , రాజేంద్రనగర్, మార్చి 31 :మండల పరిధిలోని చౌదరిగూడ గ్రామపంచాయతీ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల్లో భాగంగా నిర్మించిన అంతర్గత సి.సి. (సీసీ ) రోడ్లను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు.సి.ఆర్.ఆర్ (సీ ఆర్ ఆర్ ) ఫండ్ కింద మంజూరైన29 లక్షల రూపాయల నిధులతో గ్రామపంచాయతీలోని ప్రధాన వీధుల్లో ఈ సి.సి. రోడ్లను అత్యాధునిక ప్రమాణాలతో నిర్మించారు .గ్రామ సరిహద్దు వద్ద ఎమ్మెల్యే కి స్థానిక నేతలు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి రోడ్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు.గత కొంతకాలంగా వర్షాకాలంలో ఇబ్బంది పడుతున్న తమ వీధుల్లో సి.సి. రోడ్లు నిర్మించడంపై గ్రామస్థులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ "ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. చదరగూడ గ్రామంలో రూ. 29 లక్షల సి.ఆర్.ఆర్ నిధులతో సి.సి. రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని నియోజకవర్గంలోని ప్రతి మారుమూల ప్రాంతానికి మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే వరకు మా కృషీ కొనసాగుతుందన్నారు.గ్రామాల అభివృద్ధికి ప్రజల సహకారంఎంతో అవసరం అన్నారు .ఈ కార్యక్రమంలో చదరగూడ సర్పంచ్ లక్ష్మి లింగం, స్థానిక వార్డు సభ్యులు, నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా సాధికారత లక్ష్యం కోసం మహాలక్ష్మి గొప్ప పథకం

- ఉచిత బస్సు ప్రయాణ పథకం మహిళా విజయానికి ప్రతీక
- మహిళా ప్రయాణికులకు ఘన సన్మానం
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





వార్త పత్రిక , రాజేంద్రనగర్, మార్చి 31 : రాష్ట్రంలో మహిళా సాధికారతే లక్ష్యంగా మహాలక్ష్మి పథకం ను ప్రవేశ పెట్టడం జరిగిందని ఉచిత బస్సు ప్రయాణ పథకం మహిళా విజయానికి ప్రతీక అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతానికి ప్రతీకగా మంగళవారం స్థానిక నాయకుల అధికారులతో కలిసి ఆర్టీసీ బస్టాండ్ లో మహాలక్ష్మి పథకం సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రతిరోజు ఆర్టిసి బస్సులో ప్రయాణించే ఐదుగురు సాధారణ మహిళ ప్రయాణికులను ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2023 డిసెంబర్ 9న మహాలక్ష్మి పథకం మార్చి 30 నాటికి పదివేల కోట్ల రూపాయల విలువైన ఉచిత ప్రయాణాల మైలురాయిని విజయవంతంగా అధిగమించింది అని తెలిపారు. ప్రతిరోజు ఆర్టిసి బస్సులో ప్రయాణించే మహిళలు ఎంతో సంతోషంగా ప్రయాణాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఈ మహాలక్ష్మి పథకం విజయవంతమైందన్నారు. మహిళల ఆర్థిక స్వావలంభన కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం దేశానికి ఆదర్శంగా నిలిచిం దన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆర్టీసీ అధికారులు మహిళలతో కలిసి సంబరాలు చేసుకున్నారు.
ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధి కారులు, నాయకులు, ప్రయాణికులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ జాతర మహోత్సవం



- ఇంటింటా ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు
- ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన మంత్రి సవిత

వార్తాపత్రిక ప్రతినిధి అనంతపురం :పెనుకొండ మండలంలోని రాంపురం పంచాయతీ మరువపల్లి గ్రామంలో ముత్యాలమ్మ జాతర 30 సంవత్సరాల తర్వాత అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖల మంత్రివర్యులు సవితమ్మ హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం,మరువ పల్లి గ్రామంలో గ్రామస్తుల ఆహ్వానం మేరకు ప్రతి ఇంటికి వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించారు.ఇంటింటికి వెళ్లిన మంత్రి సవితమ్మకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు

# అంగన్వాడి కేంద్రంలో ఉన్న బోరింగ్‌ను రిపేర్ చేయించిన

**– గ్రామ సర్పంచి మరియు గ్రామ అధ్యక్షులు, నాయకులు యువకులు పాల్గొన్నారు**



వార్త ప్రతిక :-మరిపెడ :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గిరిపురం గ్రామంలో గ్రామ ప్రజల అవసరాలను గుండెల్లో పెట్టుకుని వైకుంఠధామ్ వద్ద కొత్తగా బోరింగ్ ఏర్పాటు చేయడం, అంగన్వాడి కేంద్రంలో ఉన్న బోరింగ్‌ను రిపేర్ చేయడం జరగడం నిజంగా గ్రామానికి వరంగా మారింది ఇన్నాళ్లు నీటి కోసం ఎదురుచూసిన కుటుంబాలకు ఇది పెద్ద ఊరటగా మారింది. ముఖ్యంగా చిన్నారులు, మహిళలు ఇక ఇబ్బందులు పడకుండా తాగునీరు అందుబాటులో ఉండటం ప్రతి ఒక్కరి ముఖంలో ఆనందాన్ని నింపింది ఈ సేవా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గ్రామ అధ్యక్షులు, నాయకులు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామ అభివృద్ధి పట్ల తమ బాధ్యతను చాటుకున్నారు గ్రామం కోసం అందరూ కలిసొచ్చిన ఈ ఐక్యత నిజంగా అభినందనీయం గ్రామ ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వెంటనే స్పందించి ఈ పనులు చేయించిన మన గౌరవ ఎమ్మెల్యే కి హృదయపూర్వక కృతజ్ఞతలు.తెలుపుకుంటున్నామిఇలాగే మా గ్రామానికి అభివృద్ధి దిశగా మరెన్నో మంచి
పనులు జరుగాలని మనసారా కోరుకుంటూన్నాము

# అత్తాపూర్ రోడ్లపై పోకిరిల బరితెగింపు పోకిరిలను అదుపులోకి తీసుకున్న పోలీసులు



వార్త పత్రిక , రాజేంద్రనగర్, మార్చి 31 : రోడ్లపై ప్రమాదకర స్టంట్ లు వేస్తూ రెచ్చిపోయిన గ్యాంగ్ ను అత్తాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలోని అత్తాపూర్ లో గురువారం పోలీసుల ముందే ప్రమాదకరమైన స్టంట్ చేస్తూ రెచ్చిపోయిన గ్యాంగ్ మా స్టెంట్స్ పోలీసుల ముందే అంటూ సోషల్ మీడియాలో సవాల్ విసిరిన యువకులను అత్తాపూర్ పోలీసులు ఆట కట్టించారు. బైక్ ముందు వీల్ పైకి లేపి రైయ్ రైయ్ అంటూ దూసుకుపోతూ వాహనదారులను భయభ్రాంతులకు గురి చేస్తున్న పోకిరిలను ఎట్టకేలకు పట్టుకున్నారు. పోకిరీలు వీరి విన్యాసాలను మొబైల్ ఫోన్లో చిత్రీకరించి థంబ్ నైల్స్ పెట్టి మరీ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వీల్స్ పిచ్చితో రెచ్చిపోతున్న ఈ గ్యాంగ్ ను రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ నేతృత్వంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. యువకులకు గట్టిగా కౌన్సిలింగ్ ఇచ్చి రోడ్లపై స్టాండ్ చేస్తే తాటతీస్తామంటూ డ సీపీ శ్రీనివాస్ హెచ్చరించారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# గుడిబండ తహసీల్దార్ ఏసీబీ వలలో



వార్తాపత్రిక ప్రతినిధి అనంతపురం :సత్యసాయి జిల్లా, మడకశిర నియోజకవర్గంలోని గుడిబండ మండల రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం ఏసీబీ అధికారులు మెరుపు దాడులు నిర్వహిచారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీధర్ రూ.20 వేల లంచం తీసుకుంటూ ఉండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.లంచం స్వీకరిస్తున్న సమయంలోనే అధికారులు రంగంలోకి దిగి ఆయనను అదుపులోకి తీసుకుని, కార్యాలయంలో పత్రాలు, నగదు వివరాలను పరిశీలిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి తదుపరి విచారణ కొనసాగిస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

# ఆపదలో ఆదుకునే కుటుంబం

**– మాదిరెడ్డి నరసింహారెడ్డి మనవడు పత్తికొండ నియోజకవర్గం బిజెపి నాయకులు తుగ్గలినవీన్ రెడ్డి**






తుగ్గలి మార్చి 31 (వార్తాపత్రిక):-తుగ్గలి మండల పరిధిలోని తుగ్గలి గ్రామానికి చెందిన బీజేపీ యువ నాయకులు రాము బావ అయినటువంటి సర్వేష్ పరిస్థితి తెలుసుకొని ఆపదలో ఉన్నానని చెప్పిన వెంటనే పత్తికొండ నియోజవర్గ బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి స్పందించి వెంటనే డాక్టర్ తో మాట్లాడి చికిత్స చేయడం జరిగింది. వారి పెద్దాయన అడుగుజాడల్లో నడుచుకుంటూ ఆపదని తెలిస్తే చాలు వారు ఎక్కడున్నా
డాక్టర్ తో మాట్లాడి చికిత్స చేయడం
జరుగుతుంది.

# రాత్రి పూట కొందరికి చిన్న శబ్దాలు కూడా పెద్దగా ఎందుకు వినిపిస్తాయి..



చెవిలో ఉండే మైనం (ఇయర్‌వాక్స్) సహజంగా ఉత్పత్తి అవుతుంది. ఇది చెవి కెనాల్‌ను శుభ్రంగా ఉంచే, బ్యాక్టీరియాల నుంచి రక్షించే పదార్థం. ఇది చెవిని తడిగా ఉంచి రక్షణ కల్పిస్తుంది. సాధారణంగా డ్రై వాక్స్, వెట్ వాక్స్ అని రెండు రకాలుగా ఉంటుంది. అయితే ఇది అధికంగా పేరుకుపోతే జుచీ వైద్యుల సహాయం అవసరం అవుతుంది. ఎక్కువగా గులిమి పేరుకుపోతే వినికిడి తగ్గడం, చెవిలో బ్లాక్ అయిన భావన, నొప్పి, మోగుతున్న శబ్దం (రింగింగ్), తల తిరగడం వంటి సమస్యలు కలుగుతాయి. పగటి సమయంలో ట్రాఫిక్, మాట్లాడే శబ్దాలు, సంగీతం వంటి బాహ్య శబ్దాలు మనకు వినిపించే అసహజ శబ్దాలను (టిన్నిటస్) కప్పిపుచ్చుతాయి. కానీ రాత్రి సమయంలో నిశ్శబ్దం పెరిగే కొద్దీ ఈ శబ్దాలు మరింత స్పష్టంగా వినిపిస్తాయి. దీనిని ఆడిటరీ గెయిన్ అని అంటారు. అంటే మెదడు వినికిడి లోపాన్ని భర్తీ చేయడానికి తన సున్నితత్వాన్ని పెంచుతుందన్నమాట. దీనివల్ల చెవిలో వినిపించే శబ్దం మరింత తీవ్రంగా అనిపిస్తుంది .మెదడు కార్యకలాపాలతో సంబంధం..రాత్రి సమయంలో నిశ్శబ్ద వాతావరణంలో టిన్నిటస్ తీవ్రత పెరుగుతుంది. దీని వల్ల నిద్ర చక్రం దెబ్బతింటుంది. ముఖ్యంగా లోతైన నాన్-రెమ్ నిద్ర దశలు తగ్గిపోతాయి. ఫలితంగా ఉదయం అలసట, రక్తపోటు, ఆందోళన పెరగడం వంటి సమస్యలు వస్తాయి. కొన్ని సందర్భాల్లో ఇది ఇన్సోమ్నియా (నిద్రలేమి)కి కూడా దారితీస్తుంది. టిన్నిటస్ కేవలం చెవికి సంబంధించిన సమస్య మాత్రమే కాదు, ఇది మెదడు కార్యకలాపాలతో కూడా సంబంధం కలిగి ఉంటుంది. ఆడిటరీ, లింబిక్ వ్యవస్థల్లో అసాధారణ కార్యకలాపాలు మెదడును పూర్తిగా విశ్రాంతి పొందనీయవు. రాత్రి ప్రారంభంలో కొంత తగ్గినా, తర్వాతి గంటల్లో ముఖ్యంగా తేలికపాటి నిద్రలో మళ్లీ శబ్దం పెరుగుతుంది. రోజుకు సుమారు 8.5 గంటల నిద్ర అందేలా చూడడం టిన్నిటస్ ప్రమాదాన్ని తగ్గిస్తుందని అధ్య యనాలు చెబుతున్నాయి. తక్కువ లేదా ఎక్కువ నిద్ర ఈ సమస్యను మరింత పెంచుతుంది. ఈ సమస్య ఉన్నవారు ఉదయాన్నే మత్తుగా ఉండడం, దృష్టి లోపించడం, నిద్రలేమి లక్షణాలు అనుభవించడం సాధారణంగా కనిపిస్తుంది.సౌండ్ థెరపీ ఉపయోగకరం..ఇక టిన్నిటస్ సమస్యను తగ్గించేందుకు సౌండ్ థెరపీ చాలా ఉపయోగకరంగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. వైట్ నాయిస్ మెషీన్లు, ఫ్యాన్ శబ్దం లేదా వర్షం, సముద్ర అలల వంటి శబ్దాలు వినడం వల్ల చెవిలోని రింగింగ్ తగ్గుతుంది. ఇవి పగటి సమయంలో ఉన్న శబ్ద వాతావరణాన్ని అనుకరిస్తాయి. నిద్రకు ముందు సరైన అలవాట్లు కూడా కీలకం. నిద్రకు రెండు గంటల ముందు స్క్రీన్‌లకు దూరంగా ఉండాలి. బ్లూ లైట్ నిద్రను భంగం చేస్తుంది. మృదువైన లైటింగ్, హెర్బల్ టీ (కెఫీన్ లేకుండా), 4-7-8 శ్వాస వ్యాయామం (4 సెకన్లు లోపలికి శ్వాస, 7 సెకన్లు ఆపడం, 8 సెకన్లు బయటకు వదలడం) వంటి పద్ధతులు నాడీవ్యవస్థను ప్రశాంతం చేస్తాయి. తలను సుమారు 30 డిగ్రీల ఎత్తులో ఉంచి పడుకోవడం కూడా ఉపశమనం ఇస్తుంది. అలాగే కాగ్నిటివ్ బిహేవియరల్ థెరపీ (జదీ) ద్వారా టిన్నిటస్‌పై స్పందనను మార్చుకోవచ్చు. గైడెడ్ సెషన్లు లేదా యాప్స్ ద్వారా ఈ శబ్దాన్ని నియంత్రించుకోవడం సాధ్యమవుతుంది.జీవనశైలి మార్పులు అవసరం..వీటితో పాటు జీవనశైలిలో కూడా కొన్ని మార్పులు చేసుకోవడం మంచిది. ఉప్పు, మద్యం వినియోగాన్ని తగ్గించడం మంచిది, ఎందుకంటే ఇవి టిన్నిటస్ తీవ్రతను పెంచుతాయి. భారీ వ్యాయామాన్ని పగటి సమయంలో చేయడం ఉత్తమం. శబ్దం అధికంగా ఉండే ప్రదేశాల్లో చెవులను రక్షించేం దుకు ఇయర్‌ప్లగ్స్ ఉపయోగించాలి. వినికిడి లోపం అనుమానం ఉంటే ఆడియోగ్రామ్ పరీక్ష చేయించుకోవాలి. హియరింగ్ ఎయిడ్స్ వాడడం ద్వారా టిన్నిటస్ శబ్దం సుమారు 50 శాతం వరకు తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. చికిత్స లేకుండా టిన్నిటస్ కారణంగా వచ్చే నిద్రలేమి దీర్ఘకాలంలో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీ స్తుంది. స్ట్రోక్ ప్రమాదం, మానసిక సమస్యలు, దీర్ఘకాల అలసట, డిమెన్షియా వంటి సమస్యలతో కూడా సంబంధం ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి. అయితే సరైన చికిత్స, జీవనశైలి మార్పులు, నిపుణుల మార్గదర్శకత్వంతో ఈ సమస్యను నియంత్రించుకోవచ్చు. ప్రశాంతమైన శబ్దాలతో నిద్ర వాతావరణాన్ని సృష్టించడం ద్వారా మెరుగైన తెలియజేస్తున్నారు.

# రోజూ 6 గంటల నిద్రే.. నిద్రలేమితో ఆర్థిక రంగంపై ప్రభావం, అధ్యయనంలో వెల్లడి..



భారతదేశం ప్రస్తుతం నిశ్శబ్ద నిద్ర మహమ్మారిగా పేర్కొంటున్న ఒక పెద్ద సమస్యను ఎదుర్కొంటోంది. తాజాగా విడు దలైన నివేదిక ప్రకారం, దేశంలోని సుమారు 46 శాతం మంది పెద్దలు దీర్ఘకాలిక నిద్రలేమితో బాధపడుతున్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో పనిచేసే యువతలో ఇది మరింత తీవ్రంగా కనిపిస్తోంది. చాలా మంది రోజుకు కేవలం ఆరు గంటలపాటు మాత్రమే నిద్రపోతున్నట్లు నివేదిక వెల్లడించింది. సర్వే ప్లాట్‌ఫాం నిర్వహించిన ఈ అధ్యయనం ప్రకారం అధికంగా స్క్రీన్ వినియోగం, అసమయపాలిత జీవనశైలి, మానసిక ఒత్తిడి కారణంగా యువతలో నిద్ర సమస్యలు పెరుగుతున్నాయి. నిద్ర మధ్యలో అంతరాయం కలిగే వారిలో 72 శాతం మంది రాత్రి సమయంలో మెళకువ వచ్చి వాష్‌రూమ్‌కు వెళ్లాల్సి వస్తోంది. దీనికి తోడు శబ్ద కాలుష్యం, దోమల సమస్య, అనియమిత జీవనశైలి కూడా ప్రధాన కారణాలుగా గుర్తించారు.తీవ్ర అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం..ఇక నిద్రలేమి ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీర్ఘకాలికంగా సరిపడా నిద్ర లేకపోవడం వల్ల ఆందోళన, డిప్రెషన్, రక్తపోటు, మెటబాలిక్ సమస్యలు, గుండె జబ్బులు, చదువులో ప్రతిభ తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. అంతేకాకుండా చర్మ సంబంధిత వ్యాధులు కూడా పెరు гతున్నట్లు అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ పరిస్థితిని నిశ్శబ్ద నిద్ర మహమ్మారిగా పేర్కొంటూ, దీర్ఘకాలిక నిద్రలేమి మెదడు పనితీరును వేగంగా దెబ్బతీస్తుందని, డిమెన్షియా ప్రవరాదాన్ని పెంచుతుందని నివేదిక తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన మెటా-విశ్లేషణల ప్రకారం, నిరంతర ఇన్సోమ్నియా అల్జీమర్స్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని పెంచే అవకాశం ఉందని పేర్కొంది. లోతైన నిద్రలో మెద దులో పేరుకుపోయే హానికర ప్రోటీన్లు సరిగా తొలగించబడకపోవడమే దీనికి కారణమని నిపుణులు భావిస్తున్నారు.

ఆర్థిక వ్యవస్థపైనా ప్రభావం..ఆరోగ్యపరమైన ప్రభావాలతో పాటు, నిద్రలేమి ఆర్థిక రంగంపైనా తీవ్ర ప్రభావం చూపుతోంది. ాాచీణ కార్పొరేషన్ అధ్యయనం ప్రకారం, తగినంత నిద్ర లేకపోవడం వల్ల ఐదు ప్రధాన ఆర్థిక వ్యవస్థలు కలిపి ప్రతి సంవత్సరం సుమారు 680 బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచస్తున్నాయి. ఉత్పాదకత తగ్గడం, ఉద్యోగ ప్రదేశాల్లో ప్రమాదాలు పెరగడం, వైద్య ఖర్చులు అధికమవడం, అకాల మరణాలు వంటి కారణాల వల్ల ఈ నష్టం జరుగుతోంది. డిజిటల్ వినియోగం పెరగడం, కోవిడ్ అనంతర ఒత్తిడి నేపథ్యంలో ఈ నష్టం ఇంకా పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, జీవనశైలిలో చిన్న మార్పులు తీసుకరావడం ద్వారా నిద్ర నాణ్యతను మెరుగుపర్చుకోవచ్చని నివేదిక సూచిస్తోంది. బాగా నిద్రపోతున్న భారతీయుల్లో 60 శాతం మంది తేలికపాటి భోజనం, రోజువారీ వ్యాయామం, ప్రశాంత గృహ వాతావరణం మంచి నిద్రకు దోహదపడుతున్నాయని తెలిపారు. ఈ నివేదికను దేశవ్యాప్తంగా మూడు నెలలపాటు 393 జిల్లాల్లో 89 వేల మందితో నిర్వహించిన సర్వే ఆధారంగా రూపొందించారు.జాగ్రత్తలు తప్పనిసరి..నియమిత నిద్ర, మేల్కొనే సమయాలను పాటించడం ద్వారా శరీరంలోని సర్కేడియన్ రిథమ్ సక్రమంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. నిద్రకు ముందు మృదువైన సంగీతం వినడం వల్ల త్వరగా నిద్ర పట్టడమే కాకుండా సూచిస్తున్నాయి.

# వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం



వార్త ప్రతిక :-మరిపెడ :మహబూబాబాద్ జిల్లా మరిపెడ, మంగళవారం నాడు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ )లో స్థానిక వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో ఉత్సాహంగా కొనసాగుతోంది.ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ, 14 ఏళ్లు నిండిన బాలికలందరూ ఈ అద్భుత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో వచ్చే ప్రమాదకరమైన క్యాన్సర్ల నుండి రక్షణ పొందేందుకు ఈ టీకా ఎంతో మేలు చేస్తుందని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పూజిత, పీహెచ్ఎన్ఓ ) మంగమ్మ, సూపర్ వైజర్ లక్ష్మికుమారి, స్టాఫ్ నర్సులు పద్మ, చైతన్య పావని, ఏఎన్ఎం లు చంద్ర కళ,ఝాన్సీ మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొని బాలికలకు టీకాలు వేయడంతో పాటు అవగాహన కల్పించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో పూర్తి ఉచితంగా లభించే ఈ వ్యాక్సిన్‌ను 14 ఏళ్లు నిండిన బాలికల తల్లిదండ్రులు తమ పిల్లలకు వేయించి ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు సహకరించాలని వైద్యాధికారులు కోరారు.


# హెచ్.సి.ఏ కార్యదర్శిగా ఎన్నికైన జీవన్ రెడ్డిని సన్మానించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



వార్త పత్రిక షాద్ నగర్ మార్చ్ 31:హైద్రాబాద్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా ఎన్నికైన మన్నే జీవన్ రెడ్డి గారిని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ సన్మానించారు. హైదరాబాద్ క్రికెటర్ అసోసియేషన్ కార్యదర్శిగా ఎంపిక పట్ల ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎడెల్లి మల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన

**– మహబూబాద్ జిల్లా మాజీ గ్రంథాలయం సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్**



వార్త ప్రతిక :-మరిపెడ :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రం, 11వ వార్డుకు చెందిన.. ఎడెల్లి సైదులు బాబాయ్ (మల్లయ్య ,) ఇటీవల స్వర్గస్థులవగా వారి చిత్రపటానికి పూలు సమర్పించి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక.సహాయం.చేసిన.మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ గుడిపూడి నవీన్ రావు వారి వెంటవార్డు కౌన్సిలర్ లావుడ్య సత్యవతి యుగంధర్, మాజీ కౌన్సిలర్ పరశు రాములు, రవి, సోషల్ మీడియా వారియర్ గోల్కొండ
ఎంకన్న, వెంకటేష్, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు

## పేద మధ్యతరగతి కుటుంబాలను ఆదుకోవాలి సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్ డిమాండ్



వార్త ప్రతిక :-మరిపెడ :ప్రస్తుతం అనేక పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక.ఇబ్బందులు.ఎదుర్కొంటున్నాయిస్వంత ఇంటి కలను నెరవేర్చుకోవాలనే ఆశతో అప్పులు చేసి, సరిపడా డబ్బులు లేక రేకులు వేసుకుని, గూన పెంకలతో నివాసం ఏర్పాటు చేసుకున్న పరిస్థితి దురదృష్టకరం.ఇలాంటి కుటుంబాలు గృహ పథకాల పరిధిలో పూర్తిగా చేరకపోవడం వల్ల మరింత కష్టాల్లో మగ్గుతున్నాయి. గృహ నిర్మాణానికి తగినంత నిధులు లేకపోవడంతో అర్ధాంతరంగా నిలిచిపోయిన ఇళ్లలోనే జీవనం కొనసాగిస్తున్నారు. ఈ పరిస్థితి వారి జీవన ప్రమాణాలను తీవ్రంగా దెబ్బతీస్తోంది.ఈ నేపథ్యంలో, ఇంద్రమ్మ గృహ పథకం రెండో విడతలో ఇలాంటి బాధిత కుటుంబాలను ప్రత్యేకంగా గుర్తించి వారికి అవకాశం కల్పించాలి. రేకులు, గూన పెంకలతో ఉన్న ఇళ్లను తొలగించి, సిమెంట్ స్లాబ్‌లతో పటిష్టమైన ఇళ్లుగా మార్చుకునేందుకు అవసరమైన ఆర్థిక సహాయం అందించాలి.సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకొని, అర్హులైన ప్రతి కుటుంబాన్ని ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్ డిమాండ్ చేశారు.

# హైదరాబాద్‌లోని జయలలిత నివాసం సీజ్




**హైదరాబాద్, మార్చి 31** హైదరాబాద్‌లో ఉన్న జయలలిత భవనాన్ని జీహెచ్ఎంసీ అధికారులు సీజ్ చేశర్న. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, దివంగత జయలలితకు నగరంలోని యూసుఫ్‌గూడ జీహెచ్ఎంసీ సర్కిల్–38 పరిధి శ్రీనగర్‌కాలనీలో జీం4తో భవనం ఉంది. జయలలిత పేరుతో ఇంటి నంబరు 8–3–1099/ఏ (పీటీఐఎన్ నంబరు.110083 3474)గా రిజిస్ట్రేషన్ అయ్యింది. అయితే 2017 నుంచి ఈ భవనానికి సంబంధించిన ఆస్తి పన్ను బకాయిలు చెల్లించలేదు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఈ భవనానికి సంబంధించిన ఆస్తి పన్ను బకాయిల్ని చెల్లించాలని జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ నోటీసులు ఇచ్చారు. అయితే జీహెచ్ఎంసీ ఇచ్చిన నోటీసులకు జయలలిత భవనానికి సంబంధించి వారు స్పందించలేదు. అందుకే సోమవారం రోజు జీహెచ్ఎంసీ ఏఎంసీ బాల్‌రాజ్ ఆధ్వర్యంలో సిబ్బంది జయలలిత భవనాన్ని సీజ్ చేశారు. మార్చి 31 వరకు ఓటీఎస్ స్కీమ్ అందుబాటులో ఉందని.. ఆ రాయితీ పోగా మొత్తం రూ.82,91,822 మేర బకాయిలు ఉన్నట్లు జీహెచ్ఎంసీ అధికారులు చెబుతున్నారు. జయలలిత భవనంలో గతంలో ప్రైవేట్ కార్యాలయాన్ని నిర్వహించారు, అలాగే కమర్షియల్ కింద ఆస్తి పన్ను విధించారు జీహెచ్ఎంసీ అధికారులు. ఈ భవనాన్ని 2017 నుంచి నివాసానికి వాడుకుంటున్నామని.. కాబట్టి ఈ భవనాన్ని రెసిడెన్షియల్‌గా మార్చాలని జీహెచ్ఎంసీ అధికారుల్ని జయలలిత మేనల్లుడు, చెన్నైకి చెందిన దీపక్ జయకుమార్ గతంలో కోరారు. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ జీహెచ్ఎంసీలో ఆస్తిపన్ను వడ్డీలో 90శాతం రద్దును అమలు చేస్తోంది. రాష్ట్ర పురపాలక శాఖ ఓటీఎస్ (వన్ టైం సెటిల్‌మెంట్ పథకం) అమలు చేస్తోంది. ఈ ఓటీఎస్ పథకం మార్చి 31తో ముగియనుంది.. అయితే ఏప్రిల్ 1 నుంచి రూల్స్ మారతాయి.. అప్పట్నుంచి ఆస్తి పన్నును వడ్డీతో సహా చెల్లించాల్సి ఉంటుందని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తెలిపారు. అయితే ఈ ఆస్తిపన్ను చెల్లింపునకు సంబంధించి డబ్బుల్ని తీసుకోవడం లేదు.. ప్రజలు జీహెచ్ఎంసీ వెబ్‌సైట్, మైక్యూర్ యాప్, మీసేవా కేంద్రాల్లో, జీహెచ్ఎంసీ సిబ్బంది దగ్గర డిజిటల్ రూపంలో పన్ను చెల్లించాలని సూచించారు అధికారులు. ఓటీఎస్‌కు ఇవాళ ఒక్కరోజే అవకాశం ఉందని ఉపయోగించుకోవాలని సూచిస్తున్నారు.

# కేరళ ఎన్నికలు మీకు అవసరమేమో



**హైదరాబాద్ :** అసెంబ్లీని ఇష్టం వచ్చినట్లు నడుపుతున్నారని.. అసెంబ్లీలో టీ బ్రేక్ అని చెప్పి, ముఖ్యమంత్రి ఢిల్లీ నుండి వస్తున్నాడని ఒకరోజు, కేరళ నుండి వస్తున్నాడని ఒకరోజు.. నాలుగు గంటలు వృథా చేశారన్నారని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ఆరోపించారు. మీడియా సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ.. ఒకరోజు పెండ్లి ఉందని పోతరు, ఒకరోజు ఫైనాన్స్ మినిస్టర్ ప్రిపేర్ అవుతున్నాడని అని సభ ఆపేస్తారు. అసలు సభకు వచ్చి ప్రిపేర్ అవుతారా, ప్రిపేర్ అయ్యాక సభకు వస్తారా..? అని హరీష్ రావు ప్రశ్నించారు. ఒకరోజు విద్యుత్ ఉద్యోగులకు చెక్కులు ఇవ్వాలని 4 గంటలు వృథా చేశారని.. ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వివిధ కారణాలతో అసెంబ్లీ సమయాన్ని వృథా చేశారన్నారు. కేరళ ఎన్నికల కోసం శాసనసభని 30వ తేదీనే బంద్ పెట్టారు. కేరళ ఎన్నికలు మీకు అవసరం ఏమో..? తెలంగాణ ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీకి శాసనసభ ముఖ్యం, ప్రజా సమస్యలు ముఖ్యమని హరీష్ రావు స్పష్టం చేశారు. శాసనసభలో పహిల్వాన్లు అని రేవంత్ రెడ్డి అంటాడు, కత్తులతో తలలు తీసేస్తామని ఇంకో సభ్యుడు అంటాడు. మరి ఇవన్నీ ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయరా..? కాంగ్రెస్ సర్కార్‌ను హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు అనాగరిక భాష మాట్లాడాడు, మరి అది రిఫర్ చేయరా ఎథిక్స్ కమిటీకి..? అని అడిగారు. మీరు అసెంబ్లీలో మా గొంతు నొక్కే ప్రయత్నం చేసినా, ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని నిలదీస్తూనే ఉంటామని హరీష్ రావు హెచ్చరించారు.

# కుట్రపూరితంగా మేడిగడ్డ పిల్లర్ల కూల్చివేత.. అది



**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి అటెన్షన్‌ను డైవర్ట్ చేయడంలో సిద్ధహస్తుడు. మీకు ఎన్ని ఉదాహరణలు కావాలంటే అన్ని చెప్తానని బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్, మేడిగడ్డలో పిల్లర్ల కూల్చివేత అవేనని.. మేడిగడ్డ పిల్లర్ నంబర్ 20,21లు కూలిపోలేదు. వాటిని కుట్రపూరితంగా కూల్చేశారు. అది యుద్ధ నేరం. ఏ ప్రాజెక్టును ఏ దేశంలో కూల్చినా యుద్ధనేరమే. దాన్ని ఎందుకోసం రిపేర్ చేయడం లేదు మరి.. ఇసుక కోసం.. ఆంధ్రా ప్రాంతానికి ప్రయోజనం చేకూర్చాలే, పోలవరం నుంచి బనకచర్లకు నీళ్లు పోవాలంటే మేడిగడ్డ రిపేర్ కాకూడదు. అక్కడి నుంచి నీళ్లు కంటిన్యూగా పోలవరం దాకా పోతే అక్కడ నీటిని తీసుకెళ్లి బనక చర్లకు చేరాలే. కాగల కార్యం గంధర్వులే నెరవేర్చినట్టుగా చంద్రబాబు నాయుడు ఒక ప్రాక్సీ ముఖ్యమంత్రిని ఇక్కడ పెట్టుకున్నారు. ఆ కుట్రలో భాగమే ఆదిత్యానాథ్ దాస్ ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేసిన ఒక అధికారిని తీసుకొచ్చి.. సూచనలన్నీ ఆయనకు ఇస్తే.. ఆయన ఇవన్నీ రేవంత్ రెడ్డికి చెప్పి ఇవన్నీ కూడా చేయిస్తుండని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. వెనిజువెలా నికోలస్ మధురోను డొనాల్డ్ ట్రంప్ తీసుకెళ్లి ఆయనను అరెస్ట్ చేసి అమెరికాలో పెట్టుకొని.. వెనిజువెలా ఆయిల్ మీద అమెరికా ఎట్లయితే మొత్తం కూడా ఏకఛత్రాధిపత్యం చేసి ప్రపంచమార్కెట్‌లో ఒక స్వతంత్ర దేశానికి చెందిన ఆయిల్‌ను ఒక ప్రాక్సీని పెట్టి ఏవిధంగా ప్రపంచమార్కెట్‌లో అమ్ముకుంటున్నదో.. ఆవిధంగా ఇవాళ చంద్రబాబు నాయుడు రేవంత్ రెడ్డిని సీఎంగా పెట్టుకొని తెలంగాణ ప్రజల నోట్లో మట్టి కొడుతున్నడన్న విషయం తెలంగాణ ప్రజలు గుర్తించాలని హితవు పలికారు.

# గడ్డి మందు నిషేధానికి ముందడుగు
## – అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి పంపిన సర్కార్

**హైదరాబాద్ :** పశ్చిమాసియాలో యుద్ధాన్ని నిలిపివేసి, ప్రపం చశాంతిని నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరుతూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో సోమవారం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. అంతేకాదు గడ్డి మందుగా పిలిచే పారాక్వాట్‌పై శాశ్వతంగా నిషేధం విధించాలని కోరుతూ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని కూడా అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. యుద్ధానికి సంబంధించి భట్టి విక్రమార్క తీర్మానాన్ని చదివి వినిపించారు. గల్ఫ్ దేశాల్లో సుమారు 90 లక్షల మంది భారతీయులు నివసిస్తున్నారన్న విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. యుద్ధాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. తీర్మానంలో ఏముందంటే : పశ్చిమాసియాలో మొదలైన యుద్ధం అనేక రూపాంతరాలు చెంది, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పలు ఇబ్బందులు తెచ్చిపెడుతోంది. గత నెల రోజులుగా జరుగుతున్న ఈ యుద్ధంలో అమాయకులు దాదాపు నాలుగు వేల మంది మరణించారు. యుద్ధాన్ని ఆపకపోతే ప్రపంచ భవిష్యత్ ఆందోళనకరంగా మారుతుంది. ఇది ఇలాగే కొనసాగితే మూడో ప్రపంచ యుద్ధానికి కూడా దారితీయవచ్చు. ఈ నేపథ్యంలో యుద్ధాన్ని ఆపడానికి, ప్రపంచ శాంతిని నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. గడ్డి మందు నిషేధంపై తగిన చర్యలు : రాష్ట్రంలోని కలుపు మొక్కలను నాశనం చేసేందుకు రైతులు వినియోగిస్తున్న పారాక్వాట్ మందు మానవాళికి, పర్యావరణ పరిరక్షణకు ముప్పుగా మారిందని మంత్రి తుమ్మల ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మందును వినియోగించడం, పీల్చడం వల్ల రైతులు, రైతు కూలీలు చర్మ, శ్వాస సమస్యల బారినపడుతున్నారన్నారు. అంతేకాదు ఈ మధ్య కాలంలో కొందరు ఆత్మహత్యకు సిద్ధమై ఆ మందును తాగుతున్నారన్నారు. దీంతో మందు తయారీ, దిగుమతి, వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని, అందుకు కేంద్రం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. స్విట్జర్లాండ్‌లో తయారవుతున్న ఈ మందును ఇప్పటికే 70 దేశాలు నిషేధించాయి. రాష్ట్రంలో ఈ మందు తాగి సంవత్సరానికి రెండు వేల మంది మృత్యువాత పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో మూడు నెలల పాటు నిషేధించేందుకు ప్రభుత్వానికి అధికారం ఉందని, కానీ శాశ్వతంగా అయితే కేంద్రానికే ఆ అధికారం ఉందన్నారు. వ్యవసాయాధికారుల ప్రిస్క్రిప్షన్? ఉంటేనే ఈ మందును అమ్మాలని నిబంధన పెట్టినా ఆగడం లేదని, శాశ్వతంగా దీన్నీ నిషేధించాలని కేంద్రాన్ని కోరారు. ఆ గడ్డి మందు అత్యంత విషపూరితం :మనిషి 5 మి.లీ.ల పారాక్వాట్ గడ్డి మందును తాగినా, పెదవులు దాటిన వెంటనే జీర్ణ వ్యవస్థ, మూత్రపిండాలు, కాలేయం కొన్ని రోజుల వ్యవధిలో పూర్తిగా చెడిపోయి మృత్యువు దరి చేరుతుందని వైద్యులు తెలిపారు. ఇప్పటివరకు పారాక్వాట్ గడ్డి మందు తాగి ఆసుపత్రుల్లో ఎన్నో ప్రాణాలు పోయాయని చెబుతున్నారు. పొలం గట్లపై గడ్డిని తొలగించడానికి ఇతర మందులు ఉన్నాయి. అలాగే చేతి పరికరాలతోనూ తీసే అవకాశం ఉంది. పారాక్వాట్ గడ్డి నిర్మూలన మందును పొలాల్లో పిచికారీ చేస్తే మట్టి నిస్సారంగా మారుతుందని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. అంతేకాదు భూసారం సమతౌల్యతకు దోహదపడే ఎర్రలు, మేలు చేసే ఇతర కీటకాలు నశిస్తాయి. పొలాల్లో గడ్డి కంటే మనుషుల ప్రాణాలు తీసుకొనేందుకు అధికంగా అమ్ముడవుతోందంటూ పలుచోట్ల డాక్టర్లు అవగాహన కల్పిస్తున్నారు. కొంతమంది క్షణికావేశంతో గడ్డి మందు తాగి, ఆ తర్వాత ఆసుపత్రిలో చేరిన తర్వాత బతికించండి

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చుట్టూ బిగుస్తోన్న ఉచ్చు..
## అనుచిత వ్యాఖ్యల కేసులో సీఐడీ నోటీసులు



**కరీంనగర్, మార్చి 31:** హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి చిక్కులు తప్పటం లేదు. ఇప్పటికే అసెంబ్లీలో కడియం శ్రీహరిని బెదిరించారన్న ఆరోపణలతో ఆయనపై చర్యలకు ప్రభుత్వం సిద్ధమైంది. తాజాగా.. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కేసులో కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు జారీ చేసింది. వచ్చే నెల ఏప్రిల్ 4న హైదరా బాద్‌లోని సీఐడీ ప్రధాన కార్యాలయ ంలో విచారణకు హాజరు కావాలని అధికారులు నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ ఏడాది జనవరి 29న వీణవంక మండలంలో జరిగిన మినీ మేడారం జాతర సందర్భంగా బందోబస్తులో ఉన్న పోలీసులకు, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు తనను, తన కుటుంబాన్ని జాతర వద్దకు వెళ్లకుండా అడ్డుకున్నారని కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ సీపీ గౌస్ ఆలంను ఉద్దేశించి ఆయన మతంపై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారని ఆరోపణలు ఉన్నాయి. దీంతో స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ తర్వాత ఈ కేసును ప్రభుత్వం సీఐడీకి అప్పగించింది. ఈ క్రమం లోనే సీఐడీ అధికారులు తాజాగా నోటీసులు జారీ చేసారు. ఏప్రిల్ 4న జరిగే తీసుకోనున్నారు. గత కొంతకాలంగా అధికార పక్షంపై నిప్పులు చెరుగుతున్న కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు రావడం రాజకీయంగా హాట్ టాపిక్‌గా మారింది. ఇది కక్షపూరిత చర్య అని బీఆర్ఎస్ శ్రేణులు విమర్శిస్తున్నాయి. అధికార కాంగ్రెస్ మాత్రం చట్టం తన పని తాను చేసుకుపోతుందని, తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని అంటోంది. ఈ నోటీసులపై పాడి కౌశిక్ రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. ప్రశ్నించే గొంతును అణచలేరని.. ప్రజల కోసం తన పోరాటం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. ఏ తప్పు చేయకపోయినా నోటీసులు పంపారని.. ఎన్ని ఇబ్బందులు పెట్టినా.. ఎన్ని నోటీసులు ఇచ్చినా.. తాను వెనక్కి తగ్గేది లేదని ట్వీట్ చేశారు. 'ఏ తప్పు చేయకపోయినా ఏదో ఒక విధంగా ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతో నాకు, నా కుటుంబానికి, మా దీ=ా కుటుంబ సభ్యులకు నోటీసులు ఇవ్వడం ఎంతో బాధ కలిగించింది. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాననే కారణంతో నా కుటుంబ సభ్యులను ,మా దీ=ా కుటుంబ సభ్యులను ఇలా బెదిరింపులకు గురిచేయడం తగునా రాజకీయాలు నాపై చేయండి.. కానీ నా కుటుంబాన్ని, మా దీ=ా కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టడం ఎంతవరకు న్యాయం?రేవంత్ రెడ్డి గారు.. నన్ను లక్ష్యంగా చేసుకోండి.. నాపై కేసులు పెట్టండి.. నాకు నోటీసులు ఇవ్వండి.. కానీ నా కుటుంబాన్ని, నా దీ=ా కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టడం మాత్రం బాధాకరం. అయినా సరే.. నన్ను ఎన్ని ఇబ్బందులు పెట్టినా.. ఎన్ని నోటీసులు ఇచ్చినా.. నేను వెనక్కి తగ్గను. మీరు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు.. ప్రజల తరఫున మిమ్మల్ని ప్రశ్నిస్తూనే ఉంటాను. నిలదీస్తూనే ఉంటాను. ఇది నా వ్యక్తిగత పోరాటం కాదు. ప్రజల కోసం చేసే బాధ్యత. ప్రశ్నించే గొంతును అణచలేరు..ప్రజల కోసం నా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది.' అని కౌశిక్ రెడ్డి ట్వీట్ చేశారు.

# రైతులకు గుడ్ న్యూస్..
## మంత్రి కీలక ఆదేశాలు



**హైదరాబాద్, మార్చి 31:** పసుపు రైతులకు ఊరటనిస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ఆదేశాలు జారీ చేశారు. అకాల వర్షాలతో పసుపు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని చెప్పారు. తడిసిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దని అధికారులను హెచ్చరించారు. మార్కెట్ యార్డు అధికారులు రైతులను ఇబ్బంది పెడితే.. కఠిన చర్యలు తీసుకుంటామంటూ మంత్రి తుమ్మల వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. నిజామాబాద్ మార్కెట్‌కు భారీగా పసుపు వచ్చిందన్నారు. 4,500 కుప్పలు (27,400 బస్తాలు) యార్డుకు చేరిందన్నారు. 500 కుప్పలు బహిరంగ ప్రదేశాల్లో నిల్వ ఉందని చెప్పిన మంత్రి.. పసుపు రక్షణకు 1,500 టార్పాలిన్‌లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. గాలులు, వర్షాలతో 70 – 80 కుప్పలు తడిశాయన్నారు. దీని కారణంగా దాదాపు 40 మంది రైతులకు నష్టం వాటిల్లిందన్నారు. తడిసిన పసుపును పూర్తి తూకంతో కొనుగోలు చేయాలని మార్కెట్ యార్డ్ అధికారులను ఆదేశించారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

# ఆమనగల్లులో దారుణం.. భార్య, పిల్లలపై దాడి కొడుకు, భార్య మృతి



**ఆమనగల్లు, మార్చి 31 :** కుటుంబ తగాదాలు, మద్యం మత్తు కారణంగా విచక్షణ కోల్పోయిన ఓ వ్యక్తి కట్టుకున్న భార్య, కన్న కొడుకు, కూతురిపై రోకలి బండతో దాడి చేశారు. ఈ దాడిలో భార్య, కుమారుడు చనిపోగా తీవ్ర గాయాలతో కూతురు ఉస్మానియా ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్నది. ఈ విషా దకర సంఘటన రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఆమనగల్లు మండలం సీతారాం నగర్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని పులిగోని పల్లి తండాకు చెందిన బాణావత్ రాందాస్ నాయక్‌కు భార్య కవిత (28)తోపాటు ముగ్గురు ఆడపిల్లలు ప్రణీత (8) పావని (10) పవిత్ర (11) పావని, మగ సంతానం కుమారుడు హర్షిత్ (5) ఉన్నారు. పవిత్ర, పావని ఇద్దరు ఆడపిల్లలు హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్నారు. కాగా, మద్యానికి బానిసైన రాందాస్ తరచు భార్యతో గొడవపడేవారని స్థానికులు తెలిపారు. ఈ క్రమంలోనే సోమవారం రాత్రి మద్యం మత్తులో మరోసారి ఇద్దరి మధ్య గొడవ జరిగింది. దీంతో మత్తులో ఉన్న రాందాస్ భార్య కవిత, కుమారుడు హర్షిత్, కూతురు ప్రణీతపై రోకలిబండ, కత్తితో దాడి చేసి హత్య చేసినట్లు తెలుస్తుంది. దాడిలో కవిత, కుమారుడు హర్షిత్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే కన్నుమూయాగ, తీవ్రంగా గాయపడిన ప్రణీత ను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

# కల్తీసారా తాగొద్దంటే బద్నాం చేస్తారా?..
## ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఫైర్



**హైదరాబాద్, మార్చి 31:** తనపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆరోపించారు. కల్తీసారా తాగకండి అంటే తనను బద్నాం చేస్తారా? అంటూ తనపై దుష్ప్రచారం చేస్తున్నవారిపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులకు ప్రైవసీ అనేది లేకుండా పోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఆదివాసీలు లిక్కర్ తయారుచేస్తే తప్పా? కార్పొరేట్ కంపెనీలు చేస్తే కరెక్టా? అని ఆయన ప్రశ్నించారు. ఇప్పసారాకు 3 వేల ఏళ్ల చరిత్ర ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఇప్పసారా ఇండియన్ లిక్కర్ అని ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా సినీతారలపై అనిరుధ్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను డ్రగ్ టెస్ట్ చేయించుకున్నానని.. అలాగే సినీతారలు కూడా టెస్ట్ చేయించుకోవాలని ఆయన సూచించారు. వారిపైనే అధికంగా డ్రగ్స్ ర్యూమర్స్ ఉన్నాయని గుర్తుచేశారు. కానీ రాజకీయ నాయకులపై ఈ పుకార్లు తక్కువేనన్నారు. ప్రతి 90 రోజులకు ఒకసారి డ్రగ్ టెస్ట్ చేయించుకోవాలంటూ సినీనటులకు సూచించారు. డ్రగ్ టెస్ట్‌లో నెగెటివ్ వస్తేనే షూటింగ్స్‌లో పాల్గొనేందుకు అనుమతించాలని ఆయన స్పష్టం చేశారు. డ్రగ్స్ బారినపడిన వారు చిత్ర పరిశ్రమలలోనే అధికంగా ఉన్నారని ప్రజలు భావిస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు. సీఎం రేవంత్ మద్యం, ధూమం వంటివాటికి దూరంగా ఉంటారన్నా రు. తాము కూడా డ్రగ్స్‌కు దూరంగా ఉండాలనుకుంటున్నామని అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. ఇప్పసారాకు శతాబ్దాల చరిత్ర ఉందని అనిరుధ్‌రెడ్డి ఇటీవల వెల్లడించారు. ఈ రకమైన సారా తాగడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందన్నారు. గతంలో దీన్ని తాగి 110 ఏళ్లు బతికారని ఆయన వివరించారు. అనిరుధ్ వ్యాఖ్యలపై ప్రజలు తమదైన శైలిలో సోషల్ మీడియా వేదికగా స్పందిస్తున్నారు.

Edited,Printed,Published and Owned by Mare Chinnababu , Printed at sravanthi prienters , Rtc Cross Roads ,Hyderabad - 500020. Published at House No : 223 , Gajula Ramaram , Road 1, Hyderabad - 500020, Telangana. Editor : Mare Chinnababu , (TGTEL/33/B45017 ) e-mail : vaarthapatrika@gmail.com , Cell : 9490617567 , 99081 21111